TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 18 | సోమవారం, జనవరి 19 , 2026 | పేజీలు - 8 | వెల : రూ. 4 /-

## సింగరేణి టెండర్లలో
# అవినీతికి తావులేదు



- మీడియా సంస్థల మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోవాలన్న సీఎం రేవంత్
- మంత్రులను బద్నాం చేయవద్దు, రాసేముందు తన వివరణ తీసుకోవాలని సూచన
- అయోధ్యలా భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తామని హామీ, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు
- ఖమ్మంలో రూ.362 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సంస్థలపై తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. తమ మంత్రుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వార్తలు రాయవద్దని, మీడియా సంస్థల మధ్య ఏవైనా గొడవలుంటే తలుపులు మూసుకుని కొట్టుకోండి అని ఘాటుగా వ్యాఖ్యానించారు.సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులో కుంభకోణం జరిగిందంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు.**

హైదరాబాద్,జనవరి18

ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏదులాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "మీకు గొడవలుంటే మీరు, మీరు చూసుకోండి. మా మంత్రుల జోలికి మాత్రం రావొద్దు. ఏదైనా రాసేముందు నన్ను వివరణ అడగండి, నేను ఎప్పుడైనా అందుబాటులో ఉంటాను. అంతేకానీ మా మంత్రులను బద్నాం చేయొద్దు. వారిపై వార్తలు వస్తే నా గౌరవానికి భంగం కలుగుతుంది" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మీడియా సంస్థల మధ్య వివాదం నడుస్తోందన్న ప్రచారం నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. బీఆర్ఎస్ నేతలు బలపడేలా తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆ రెండు మీడియా సంస్థలకు హితవు పలికారు. అనంతరం సింగరేణి అంశంపై మాట్లాడుతూ, కొన్ని పత్రికలు బొగ్గు మాయమైందని, కుంభకోణం జరిగిందని అసత్యాలు రాస్తున్నాయని విమర్శించారు. "సింగరేణి టెండర్లను అనుభవం ఉన్న సంస్థలకే ఇస్తాం. ఇందులో ఏ మాత్రం అవినీతికి తావు లేదు. మా రెండేళ్ల పాలనలో ఎలాంటి అవకతవకలు జరగలేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా నుంచే తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని గుర్తు చేసుకున్న రేవంత్, జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా రూ.362 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, ఆ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డు పొందాలంటే ఎవరో ఒకరు చనిపోవాల్సిన దుస్థితి ఉండేదని, కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని తెలిపారు. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇస్తే, తాము ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని, వైఎస్ఆర్ ఉచిత విద్యుత్ స్ఫూర్తితో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామని వివరించారు.

## ప్రపంచ వేదికపై బోడో సంప్రదాయ నృత్యాన్ని
# నిలపడమే లక్ష్యం

- 10,000 మందితో కన్నులపండువగా 'బగురుంబా' నృత్యం.. వీడియో షేర్ చేసిన ప్రధాని మోదీ
- ఒకప్పటి హింస నుంచి శాంతి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా ఈ కార్యక్రమం



**త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో ప్రధాని నరేంద్ర మోదీ తన రెండు రోజుల పర్యటనను శనివారం ప్రారంభించారు. ఈ పర్యటనలో భాగంగా రాజధాని గువాహటిలో నిర్వహించిన భారీ సాంస్కృతిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.**

ఈ సందర్భంగా 10,000 మంది కళాకారులు బోడో సంప్రదాయ నృత్యమైన 'బగురుంబా'ను ప్రదర్శించి గిన్నిస్ రికార్డు సృష్టించారు. నిన్న సాయంత్రం 6 గంటలకు ఈ అద్భుత ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్రంలోనే అతిపెద్ద సాంస్కృతిక ఉత్సవాల్లో ఒకటిగా నిలించిందని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు.



## విజయవాడ-హైదరాబాద్
# హైవేపై పెరిగిన రద్దీ

- సంక్రాంతి ముగియడంతో పల్లెల నుంచి పట్టణాల బాట పట్టిన ప్రజలు
- ప్రయాణికులతో కిటకిటలాడిన బస్టాండ్‌లు
- టోల్ ప్లాజాలు, కూడళ్ల వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న పోలీసులు

సొంత గ్రామాల్లో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్న ప్రజలు తిరుగు ప్రయాణాలు ప్రారంభించారు.
ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు బయలుదేరడంతో ప్రధాన నగరాల బస్ స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌లలో భారీ రద్దీ నెలకొంది.

# రూ.1.50 లక్షల మార్కు దిశగా పసిడి పరుగులు



- రోజురోజుకు పెరుగుతున్న పసిడి ధరలు
- రూ.3,320 పెరిగిన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం
- 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.3,050 పెరిగిన వైనం

**బంగారం ధరలు గత వారం రోజులుగా హెచ్చుతగ్గులకు లోనవుతూ పరుగులు పెడుతున్నాయి. పసిడి రేట్లు రూ.1.50 లక్షల మార్కును తాకేందుకు సిద్ధమవుతున్నట్లుగా దూసుకెళ్తున్నాయి. జనవరి 11న రూ.1,40,460గా ఉన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర, తాజాగా రూ.1,43,780కి చేరింది.**

## ప్రైవేట్ స్కూల్ ఫీజుల నియంత్రణకు
# ప్రభుత్వం కసరత్తు

- ప్రైవేట్ స్కూల్ ఫీజులకు కళ్లెం- త్వరలో కొత్త చట్టం
- రెండేళ్లకు ఒకసారి 8 శాతం ఫీజు పెంపునకు ప్రతిపాదన
- త్వరలో కేబినెట్ ముందుకు ఫీజుల నియంత్రణ బిల్లు

హైదరాబాద్,జనవరి18,

తెలంగాణలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సామాన్య తల్లిదండ్రులపై భారం తగ్గించే లక్ష్యంతో రెండేళ్లకు ఒకసారి కేవలం 8 శాతం మాత్రమే ట్యూషన్ ఫీజు పెంచుకునేలా విధివిధానాలు ఖరారు చేసింది. ఈ మేరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడానికి కసరత్తు చేస్తోంది. ఈ అంశంపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల మేరకు విద్యా కమిషన్ "తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు-2025"ను సిద్ధం చేసింది.



# బాంబు బెదిరింపు

న్యూఢిల్లీ,జనవరి18

**ఇండిగో విమానంలో బాంబు ఉందంటూ వచ్చిన బెదిరింపుతో తీవ్ర కలకలం రేగింది. ఢిల్లీ నుంచి బెంగాల్ లోని బాగ్డోగ్రా వెళుతున్న విమానాన్ని అత్యవసరంగా లక్నోకు మళ్లించారు. ఈ ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఆ సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో సహా మొత్తం 238 మంది ఉన్నారు.**

# పొగమంచు ఎఫెక్ట్

- పొగమంచుతో గన్నవరం విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు అంతరాయం
- హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నుంచి రావాల్సిన విమానాలు ఆలస్యం అవుతున్న వైనం
- ఢిల్లీ నుంచి గన్నవరం వచ్చిన విమానం గాలిలో చక్కర్లు కొట్టిన పరిస్థితి



అమరావతి,జనవరి18,

విజయవాడ (గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయ పరిసర ప్రాంతాల్లో ఈ రోజు ఉదయం పొగమంచు తీవ్రంగా ఉండటంతో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఢిల్లీ నుంచి గన్నవరం వస్తున్న ఒక విమానం ల్యాండింగ్‌కు అనుకూలమైన పరిస్థితులు లేకపోవడంతో కొంతసేపు గాల్లోనే చక్కర్లు కొట్టింది. పొగమంచు ప్రభావం కారణంగా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నుంచి రావాల్సిన విమానాలు సైతం ఆలస్యంగా చేరుకున్నాయి. అదేవిధంగా విజయవాడ నుంచి బయలుదేరాల్సిన పలు విమానాలు షెడ్యూల్ ప్రకారం కాకుండా ఆలస్యంగా బయలుదేరాయి. విమానాశ్రయ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, వాతావరణం అనుకూలంగా మారగానే విమానాల ల్యాండింగ్‌కు అనుమతించారు.

## సాగునీటి ప్రాజెక్టులపై
# సీఎం చంద్రబాబు ఫోకస్

- సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యతల వారీగా చేపట్టాలని ఆదేశం
- ఈ ఏడాదిలోనే వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పూర్తికి లక్ష్యం
- పూర్వోదయ స్కీం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన

అమరావతి,జనవరి18



రాష్ట్రంలోని కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని సీఎం చంద్రఅబశ్రీ-శ్రీబాబు అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది (2026) లోపే వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. దావోస్ పర్యటనకు వెళ్లే ముందు అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన కీలక ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

## నాగోబా జాతరకు
# సర్వం సిద్ధం

- కేస్లాపూర్‌లో నేటి నుంచి నాగోబా జాతర ప్రారంభం
- పుష్య అమావాస్య సందర్భంగా రాత్రి మహాపూజలు
- 22న గిరిజనుల సమస్యలపై ప్రత్యేక దర్బార్ నిర్వహణ

హైదరాబాద్,జనవరి18,



ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్‌లో జరిగే ప్రఖ్యాత నాగోబా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన ఈ ఆదివాసీల మహా వేడుక, పుష్యమాస అమావాస్యను పురస్కరించుకుని ఇవాళఅబశ్రీశ్రీ రాత్రి 10 గంటలకు మహాపూజలతో అధికారికంగా ప్రారంభం కానుంది.



## గల్లాపెట్టె నింపిన
# సంక్రాంతి..

హైదరాబాద్,జనవరి18,

**సంక్రాంతి పండుగ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు కాసుల వర్షం కురిపించింది. పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని ముందుగానే అంచనా వేసి పక్కా ప్రణాళికతో వ్యవహరించిన ఆర్టీసీ యాజమాన్యం, కేవలం ఐదు రోజుల్లోనే రికార్డు స్థాయిలో ఆదాయం సాధించింది.**

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుల బుద్ధుల జంగయ్య ఆధ్వర్యంలో..

# ఖమ్మం సభకు బయలుదేరిన సిపిఐ శ్రేణులు

షాద్ నగర్ జనవరి18,నమస్తే భారత్ :భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం లో భారీ బహిరంగ సభ జరుగుతుంది ఈ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య ఆధ్వర్యంలో కొందుర్గు జిల్లేడు చౌదరిగుడా మండలాల నుంచి 50 మంది కార్యకర్తలు బస్సులో బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 లో డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ పట్టణంలో ఆవిర్భవించిందని తెలియజేశారు బ్రిటిష్ కాలంలో సంపూర్ణ స్వసంత్రం కోసం అనేక రకమైన ఉద్యమాలు నడిపింది సిపిఐ అని అన్నారు స్వతంత్రం తర్వాత దున్నేవాడికి భూమి కావాలని తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపి పది లక్షల ఎకరాలు పంపించేసిందని సిపిఐ అన్నారు తెలంగాణ నవాబు మెడలు వంచి జాగిర్దాలకు జమీందారులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం నడిపి 4500 మంది నాయకులు కార్యకర్తలు సాయిధ పోరాటంలో అమరులయ్యారని కొని ఆడారు ప్రజల కోసం అనేక రకమైన చట్టాలను తీసుకొచ్చిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐదని ఆయన పొగిడారు ఇలాంటి చరిత్ర కలిగిన పార్టీలో పనిచేయడం అనేది చాలా గర్వకారణమని అన్నారు ఈ బహిరంగ సభకు విధేశీ-




య ప్రతినిధులతో పాటు జాతీయ నాయకత్వం దేశవ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు ఐదు లక్షల వరకు హాజరైతున్నారని తెలియజేశారు.

ఈ సభకు బయలుదేరి వెళ్లిన వారిలో కొందుర్గు సిపిఐ మండల కార్యదర్శి బాగళ్ల నరసింహ సహాయ కార్యదర్శి సి సురేష్ జిల్లేడు చౌదరిగుడా మండల సహాయ కార్యదర్శిలు బాలరాజ్ ఎండి షబ్బీర్ ఇరు మండలాల నాయకులు వి భీమయ్య వి రాములు వీరేష్ జి యాదయ్య ఏం జంగయ్య లింగమయ్య అనంత మంజుల లక్ష్మమ్మ నరసమ్మ భూపాల్ తదితరులు బయలుదేరి వెళ్లిన వారిలో ఉన్నారు.

## సిసి రోడ్లు ప్రారంభించిన, మాజీ ఎంపీటీసీ కోల వెంకటేష్



నమస్తే భరత్,,,18=1=2026=నారాయణపేట జిల్లామక్తల్ పట్టణంలోని,,, రాష్ట్ర మంత్రివర్యులు గౌ,వాకిటి శ్రీహరి గారి ఆదేశానుసారం మక్తల్ మున్సిపల్ 12, 15,వ వార్డు జానంపేట్ వీధి లో జజ డ్రైన్ పనుల ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోళ్ల వెంకటేష్ గారు రహీం పటేల్ తదితరులు

## నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిలో పాల్గొన్న తాటి

నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.: మాజీ ముఖ్యమంత్రి వర్యులు ,విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు ,తెలుగుతేజం, అన్న కి,శే నందమూరి రామారావు గారి 30వ వర్ధంతిని స్మరించుకుంటూ నేడు దమ్మపేట మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. గిరిజన బడుగు బలహీన



వర్గాలకు లక్షలాదిగా ఇళ్ళు కట్టించిన గొప్పతనం అతనికి దక్కింది అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం వాగ్దానం చేసి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు ఓర్చి, తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. కొన్ని సాహసోపేత నిర్ణయాలు: మహిళలకు ఆస్తి హక్కు, వెనుకబడినకులాల వారికి రిజర్వేషన్లు, పురోహితులుగా ఎవరైనా ఉండవచ్చుననే అంశం రామారావుగారికి బాబాల, మాతల పిచ్చి లేదు. దేవునిపట్ల భక్తి ఉంది. బుద్ధునిపట్ల అపార గౌరవమున్నది.ఎన్టీఆర్ గిరిజన బడుగు బలహీన వర్గాల వారికి ఆశాకిరణం లాగ కనిపించారు అన్నారు.. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి సత్యం , మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు , వెంకట రామారావు , ఆలపాటి రామచంద్ర ప్రసాద్ , కెవి , రావు గంగాధర్ రావు , భద్రం , మోహన్ , శీను , గోపి , గోరె తదితరులు పాల్గొన్నారు..

# ప్రజారాజ్యానికి పునాది వేసిన ఎన్టీఆర్‌కు భద్రాచలంలో ఘన నివాళులు

నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.: ఈరోజు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా భద్రాచలం 6 వార్డు పరిధిలోని కూనవరంరోడ్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు ఘనమైన నివాళులు అర్పించినారు భద్రాచల పట్టణ అధ్యక్షుడు తాళ్లూరు చిట్టిబాబు అధ్యక్షున మరియు తెలుగుదేశం పార్టీ నాయకురాలు6 వార్డు సభ్యురాలు అభినేని వినీల గారి ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ ఉప సర్పంచ్ రత్నం కవిత వార్డు సభ్యులు నర్రవాణి కావూరి గోపి పెద్దినేని లక్ష్మి పాల్గొన్నారు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కొడాల శ్రీనివాసన్ కంభంపాటి సురేష్ కోనేరు రాము అభినేని శ్రీనివాసరావు కోనేరు దుర్గ పోటు వెంకటేశ్వర్లుచల్లగుల్ల నాగేశ్వరావు రేపాక రాంబాబు నేతల



పాటి దాసయ్య కొడాలి చంటి గున్నం రమేషకొండవీటి అశోక్ కొర్లపాటి రాము బోడెపుడి కృష్ణమూర్తి పోటు రంగారావు గారు కే రాజేంద్రప్రసాద్ వెంగమాంబ సుబ్బారావు అక్కులశ్రీను గంగినేని కిరణ్ కిరీటి మోత్కూరి వీరయ్య గారు బొడ్డపాటి రామారావు చావ లక్ష్మీనారాయణ పల్లెంటి దేశప్ప కొండవీటి చిరంజీవి పోటునరేష్ దారపు నేని కృష్ణ రాజమండ్రి అచ్యుతరావుచినిగిరి చిట్టిబాబు దొడ్డపనేని భాస్కర్ మద్దిపాటి రాము జనసేన నాయకులు రాంప్రసాద్ బండి బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్ నర్రా రాము , పెద్దినేని శ్రీనివాస్ దారపునేని రాంబాబు దుద్దుకూరి సాయిబాబా ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నగారికి ఘనమైన నివాళులు అర్పించారు..

## చైర్మన్ గిరి ఇస్తేనే బరిలో నిలుస్తాం. మరిపెడ పురపాలక లో ఆశావహుల మెలిక

**నమస్తే భారత్:-మరిపెడ:** నిన్న మొన్నటి వరకు మున్సిపల్ కౌన్సిలర్ స్థానం దక్కితే చాలు అనుకున్న ఆశావహులు.మారిన రిజర్వేషన్ల తో కాసింత వెనకడుగు వేశారు. ఆయా వార్డుల్లో రిజర్వేషన్లు మహిళ కు కేటాయించటం తో కాసింత వెనకడుగు. వేసినప్పటికీ.మునిసిపల్ చైర్మన్ గిరి జనరల్ మహిళ కావటంతో తమ వ్యూహం మార్చుకున్నారు. తమకు ఏకంగా చైర్మన్ గిరి ఇస్తేనే బరిలి నిలుస్తామని చెబుతున్నారు. దీంతో ప్రధాన రాజకీయ పార్టీల్లో అభ్యర్థుల అన్వేషణ కార్యక్రమం మొదలు పెట్టింది. ఇదిలా ఉండగా ఓ రాజకీయ పార్టీ కౌన్సిలర్ బరిలో నిలిచే అభ్యర్థులు రూ.15లక్షలు డీ డీ తీయాలని పార్టీ శ్రేణులకు స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇంతకాలం జెండా మోసిన తమకు లక్షల్లో డిడి లు తీయటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.దీంతో జంప్ జిలానీ కార్యక్రమానికి తెర లేవనుందన్న ఊహ గానాలు వినవస్తున్నాయి.



## మణుగూరు నుండి ఖమ్మం బహిరంగ సభకు బయలుదేరిన సిపిఐ నాయకులు

నమస్తే భారత్: మణుగూరు: సిపిఐ పార్టీ శత జయంతి ముగింపు వేడుకలు ఖమ్మం నగరంలో నేడు అయిదు లక్షల మందితో జరుగు బహిరంగ సభకు మణుగూరు మండలం, పట్టణం నుండి సుమారు 30 బస్సులు ,15 కార్లు ట్రాలీలు తో పెద్ద ఎత్తున జన సమీకరణతో ఖమ్మం బయలుదేరిన సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు సానుభూతిపరులు ప్రజలు ప్రజాసంఘాల బాధ్యులు...



### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండదండలతోనే...

# మైనింగ్ దందా...

**- హైకోర్టులో పిల్ దాఖలు చేయనున్న బిఆర్ ఎస్**
**- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి...**

నర్సంపేట జనవరి18(నమస్తే భారత్ ): నర్సంపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండతో, పోలీస్ అధికారులు, మైనింగ్ అధికారుల సహకారంతో మైనింగ్ మొరం దందా యదేచ్ఛగా కొనసాగుతున్నదని బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా నర్సంపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ,అధికారం అడ్డు పెట్టుకుని నర్సంపేట మండలం రాజుపేట ఏజెన్సీ శివారు ముత్యాలమ్మ తండా గ్రామపంచాయతీ పరిధిలో మట్టిని తోడి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. నర్సంపేట ప్రాంత కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద కోట్లాది రూపాయల మట్టి దందాకు పాల్పడ్డారని విమర్శించారు. మున్సిపాలిటీ అధికారులు, మైనింగ్ అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు కూడా ఇందులో వాటాలు ఉన్నాయన్నారు. రాత్రంతా ఇతర ప్రాంతాలకు కూడా వందల



టిప్పర్ల మొరం తరలిస్తూ దందా సాగిస్తున్నారన్నారు. పిశా చట్టం వన్ ఆఫ్ సెవెన్ టీ చట్టాలకు తూట్లు పొడుస్తూ అధికార పార్టీ నాయకులు దందా కొనసాగిస్తున్నారు. ఒకే సిండికేట్ ద్వారానే జరగాలని చెప్పి మిగతా వాళ్లను మట్టి తరలించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. దాడులు చేయడం, మహిళలను కొట్టడం, దూషించడం, పోలీసులు బెదిరించడం చేస్తున్నారని విమర్శించారు. దామెర చెరువులో లోతుగా మట్టి తవ్వడం వల్ల ఊటలు వచ్చి భవిష్యత్తులో మెడికల్ కళాశాలకు సమస్య ఉంది అని ఎన్ఐఏ అధికారులు చెప్పినప్పటికీ పట్టించుకునే నాధుడే లేడన్నారు. నిబంధనల ప్రకారం ఎంత లోతు, ఎంత వెడల్పు తీసినటువంటి వివరాల సేకరణ కూడా చేయడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తవ్వుతున్నారు. దీనిపై ప్రత్యేక విచారణ జరగాలని, ఈ విచారణ ప్రభుత్వానికి ఎన్ని చెప్పినా వాళ్ళు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నర్సంపేటలో దొంగలు, చీకటి కలిసి దోపిడీ అరాచకాలకు తెలియజేయడంతో వీరి ఆగడాలను అడ్డుకునే నాధుడే కరువయ్యాడన్నారు. హైకోర్టులో వీళ్ళందరి పైన బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ ద్వారా ఆధారాలతో పిల్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల మనోహర్ రెడ్డి,మునిగాల వెంకటరెడ్డి ,తక్కళ్ళపెల్లి రవీందర్ రావు ,రాయిడి రవీందర్ రెడ్డి ,నాగెల్లి వెంకటనారయణ ,డా.లెక్కల విద్యాసాగర్ రెడ్డి ,ప్రసాద్ , గోనె యువ రాజ్ , ఖానాపురం మాజీ ఎంపీపీ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు,వేములపల్లి ప్రకాష్ రావు , జిల్లా నాయకులు,పట్టణ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు,బిఆర్ టీయు జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తాడూరి రమేష్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి

నమస్తే భారత్:-మరిపెడ : తెలుగుదేశం పార్టీ వ్యస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వఅబశ్రీశ్రీర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాలో తాడూరి రమేష్ ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు 30 వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.మండల అధ్యక్షులు .మామిడాల వెంకన్న.మండల ఉపాధ్యక్షులు కందాల శ్రీనివాస్. మండల కార్యదర్శి. గండి సత్యనారాయణ. టౌన్ ఉపాధ్యక్షులు గడ్డం నరేష్. కార్యవర్గ సభ్యులు గుండగాని ఉపేందర్. రవి.పాషా.ప్రసాద్. పొన్నం శ్రీకాంత్. సతీశ్. రాజేష్ రవి.ఏర్పుల సాయి కుమార్ చిత్రాల రమేష్.మరియు కార్యవర్గ సభ్యులు అభిమానులు. పాల్గొన్నారు. ముఖ్యఅతిథి షేక్ తాజిద్దిన్ తదితరులు పాల్గొన్నారు..



# కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు

**ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు నందమూరి తారక రామారావు**
**గుదే వసంత రావు, కమ్మ సేవా సమితి ముఖ్య సలహాదారులు**

షాద్ నగర్ జనవరి18,నమస్తే భారత్:తెలుగు ప్రజల ఆరాజ్యు డు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ కమ్మ సేవా సమితి అధ్యక్షులు ముఖ్య సలహాదారులు గుదే వసంత రావు మాట్లాడుతూ.తెలుగు ప్రజల ఆరాజ్య దైవం నందమూరి తారక రామారావు అని, ఆయన ఒక రాజకీయ ప్రభంజనం అన్నారు. బీసీ లకు రాజకీయ చైతన్యం తో పాటు రిజర్వేషన్లకు నంది పలికిన వ్యక్తి దేశంలో ఆయనే అని కొనియాడారు. తెలుగు జాతి గర్వరౌ కాలాన్ని దాటి నిలిచిన మహానటుడు అని, నటనలో నవరసాలు, నాయకత్వంలో ధైర్యం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన అన్న నందమూరి తారక రామారావు అని, ఆయన ఆదర్శాలు, సేవాభావం తరతరాలకు ప్రేరణగా నిలుస్తాయి అన్నారు.ఈ



కార్యక్రమంలో కమ్మ సేవా సమితి నాయకులు కొర్రపాటి శ్రీనివాస రావు, బండారుపల్లి నాగేశ్వర రావు, వట్టికొండ ఏరయ్య, కట్టా హరి, పేరం అనిల్, మలినేని సాంబశివరావు, పాతూరి బ్రహ్మయ్య, పాతూరి సత్యనారాయణ, పాతూరి రఘు, మలినేని శ్రీను, గుదే మానిష్, గుదే మస్తాన్ రావు, , నువ్వుల నగేశ్వర్ రావు, కొత్త ప్రభాకర్, యర్రగుంట్ల శ్రీనివాస రావు, వెంకటేశ్వర రావు, మల్లేశ్వర రావు, శాంతి, పూర్ణ, రమేష్, శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

సోమవారం
జనవరి 19, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ప్రారంభం అయినా ఎమ్ ఐ ఎమ్ కౌన్సిలర్ అభ్యర్థుల దరఖాస్తులు

## ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించిన షాద్నగర్ నియోజకవర్గం ఎమ్ ఐ ఎమ్ పార్టీ అధ్యక్షులు గౌస్ - దరఖాస్తు కు 20 వ తేది చివరి రోజు

షాద్ నగర్ మున్సిపాలిటీ లో త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎమ్ ఐఎమ్ (మజ్లిస్ ఇత్తేహదూల్ ముస్లిమిన్)పార్టీ తరఫున పోటీ చేసేందుకు షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ఆసక్తిగల నాయకులు దరఖాస్తు చేసుకోవచ్చని ఏ ఐ ఎమ్ ఐఎమ్ పార్టీ షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు గౌస్ తెలిపారు. ఈ సందర్భంగా ఫరూక్ నగర్ ఎమ్ ఐ ఎమ్ పార్టీ ఆఫీస్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నుండి ప్రారంభమైన ఈ దరఖాస్తుల ప్రక్రియ 20 వ తారీఖు వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్ నగర్ మున్సిపాలిటీ లోని ఒకటవ వార్డులో ఎమ్ ఐ ఎమ్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు తెలిసిన విషయమే. షాద్ నగర్ పట్టణం లోని 1 వ వార్డు నుండి నన్ను రెండు సార్లు కౌన్సెలర్ గా ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఒకటవ వార్డు ప్రజలకు నేనెప్పటికి ఋణ పడి ఉంటానని అన్నారు.

ఒకటవ వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు పూర్తి అయ్యాయని ఇంకా కొన్ని పనులు ఉన్నాయని వాటిని కూడా పూర్తి చేసి ఒకటవ వార్డు ను అభివృద్ధి లో నెంబర్ వన్ గా చేయడమే తన లక్ష్యం అని అన్నారు. ఈ దరఖాస్తులను ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఫరూక్ నగర్ లో గల ఎమ్ ఐ ఎమ్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయదలచిన ప్రతి ఒక్కరికీఅవకాశం కల్పించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ అవకాశాన్ని సేవాభావంతో ముందుకు వచ్చి అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



తెరాస ప్రభుత్వం ఉన్నప్పుడు ఏమి చేశారు కో ఆప్షన్ గా నువ్వు ఎం చేశావో ఎన్ని నిధులు తెచ్చావో చెప్పు ఎమ్ ఐ ఎమ్గౌస్ సవాల్

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నువ్వు కో ఆప్షన్ మెంబెర్ గా ఉన్నవుగా మరి ఒకటవ వార్డు కు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో ఏమి పనులు చేయించావో చెప్పు ఎన్ని నిధులు ఒకటవ వార్డు కు తెచ్చావ్ ఒకసారి బేరిజు వేసుకొని మాట్లాడాలి.

ఎదో ఈరోజు రెండు జేసీబీ లు పెట్టి చెత్త తీయించి నేనేదో చేశానో అని చెప్పడం సరికాదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు ఒకటవ వార్డు కు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నిధులు ఇవ్వకుండా ఎంత ఇబ్బందులకు గురి చేశారో అందరికి తెలిసిన విషయమే.ఇంటింటికి నల్ల అని చెప్పి ఒక్క నల్ల కూడా ఒకటవ వార్డు లో ఇచ్చారా అది తెలుసుకో అప్పుడు ఎక్కడ పోయారు మీరు. ఒక్క రూపాయి కూడా ఒకటవ వార్డు కు గత ఎమ్మెల్యే ఇచ్చారా చెప్పండి. అయినా మేము ఎక్కడ ఆదైర్యాపడకుండా ఒకటవ వార్డు లో పనులు చేయించాను. ఇప్పటికైనా ప్రగాల్బాలు చెప్పడం కాకుండ అభివృద్ధి కి సహకరిస్తే మంచిది.

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఎల్లప్పుడూ ఋణ పడి ఉంటాం

అడిగిన వెంటనే నిధులు ఇచ్చారు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు పార్టీ లతో సంబంధం లేకుండా ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేము అడిగిన వెంటనే ఒకటవ వార్డుకు 3 కోట్ల నిధులు ఇచ్చారు. వారి సహకారం తో ఒకటవ వార్డులో సీసీ రోడ్లు గాని, అండర్ డ్రైనేజీ పనులు గాని, కరెంటు స్తంబాలు కానివ్వండి వెంటనే పూర్తి చేశాం. వారికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలుపుతున్నాను.

ఎమ్ ఐ ఎమ్అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసి అజ్ఞ తో ముందుకు వెలుతాం ఎమ్ ఐ ఎమ్ అంటే గంగా జమున తహజీబ్ అని హిందూ ముస్లిం అని తేడా లేకుండా అందరిని కలుపుకోపోయే తత్వం మజ్లిస్ పార్టీ సొంతం అని అన్నారు. కులమాతలకు అతీతంగా అభివృద్ధి గురించే మజ్లిస్ పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

ఒకటవ వార్డు లోని గుండు గేరి లో దేవాలయం కు మట్టిని పోసి దానిని శుభ్రపరిచామని అన్నారు. ఈ మీడియా సమావేశం లో సి. శివకుమార్, మొహమ్మద్ యూసుఫ్, సలీం, ఇంతియాజ్ బాబా, వాహేద్ హుస్సేన్, మొహమ్మద్ ఇలియాజ్, మొహమ్మద్ ఈసాక్, మొహమ్మద్ ఖాజా మైను, షేఖ్ గౌస్, ఫరూక్, మొహమ్మద్ అసిఫ్, మొహమ్మద్ ఆక్సిర్ తదితరులు పాల్గొన్నారు.




## ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి...

### జనవరి 25న భాగ్యనగరానికి తరలిరండి.. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి....

నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.: తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో జనవరి 25 నుండి 28 వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభల సందర్భంగా 25వ తేదీన హైదరాబాదులో గొప్ప బహిరంగ సభ జరగనున్నదని, ఈ బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలి రావాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం జ్యోతి పిలుపునిచ్చారు. ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె ప్రసంగించారు. సమాజంలో సగభాగమునకు పైగా ఉన్న స్త్రీలు తీవ్ర అణచి వేతకు గురవుతున్నారని,లైంగిక వేధింపులు, అత్యాచారాలకు గురవుతున్నారని అన్నారు. మహిళల హక్కుల కోసం, చట్టాల రక్షణ కోసం ఐద్వా దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తోందని, సనాతన ధర్మం పేరుతో మహిళలను పాతకాలం పరిస్థితిలకు నెట్టి వేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. నేటి పరిస్థితులలో స్వేచ్ఛ,సమానత్వం, స్త్రీ విముక్తి, ప్రజాస్వామ్యం,నినాదాలతో ఐద్వా ముందుకు పోతుందని అన్నారు. మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఐద్వా అఖిలభారత మహాసభలు హైదరాబాదు నగరంలో జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 25న జరిగే బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, వై పూర్ణిమ దేవి, పట్టణ కమిటీ సభ్యులు ఉస్తెల జ్యోతి, జి నాగలక్ష్మి కే రమణ చెన్నూరి వెంకటరమణ సుశీల ఎస్ కే చోటిమా కనక శ్రీ డి నాగలక్ష్మి సరోజినీ సిహెచ్ ధనలక్ష్మి ఎస్ రమా తదితరులు పాల్గొన్నారు...

# స్థానిక బీవి రావు నగర్ లో శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ పర్యటన



## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన స్వర్గీయ ఎన్ టి ఆర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కమ్మ సమైక్య వేదిక ఆధ్వర్యంలో 35 మంది రక్తదానం

షాద్ నగర్ జనవరి18,నమస్తే భారత్: కమ్మ సమైక్య వేదిక షాద్నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బివి రావు నగర్ లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి ,అంతకుముందు శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ బీవి రావు నగర్ లో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం కమ్యూనిటీ హాల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో రక్తం అవసరమవుతుందని మనం దానిని తయారు చేయలేమని రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన వారందరిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

స్వర్గీయ ఎన్టీ రామారావు గురించి మాట్లాడుతూ రాముడు కృష్ణుడు ఎలా ఉండేవారో తెలియదు కానీ ఎన్టీఆర్ నటించిన చిత్రాలు చూసిన తర్వాత దేవుడు ఇలాగే ఉంటాడా అనే విధంగా పాత్రల్లో ఎన్ టి ఆర్ ఇమిడి పోయేవారు అని ,ఆయన చిరస్మరణీయుడని ఆయన చూపిన బాటలోనే మనందరం పనిచేయాలని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు, పట్టుదల, క్రమశిక్షణ, నిజాయితీ తో నేటికీ ఆయనకు ప్రజల హృదయాల్లో ఆయన చెరగని ముద్ర వేశారని ఆయన చేసిన ఎన్నో కార్యక్రమాల వల్ల బడుగు, బలహీన వర్గాలు



ఎంతో అభివృద్ధి మార్గంలో నేడు పయనిస్తున్నాయని, బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక ఎదుగుదల ఆయనతోటే జరిగిందని, ఎన్టీఆర్ ఎప్పటికీ ప్రజల హృదయాల్లో ఉంటాడని, ఇది కేవలం ఒక్క ఎన్టీఆర్ కే సాధ్యమైందని ఆయన ఆదర్శప్రాయుడని, చిరస్మరణీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొంకల్ల చెన్నయ్య, విశ్వం ,బాబర్ ఖాన్ , బస్వం, చేగురి రాజేందర్ రెడ్డి ,అందే మోహన్, బాలరాజ్ ,కృష్ణారెడ్డి, రవి గడ్డమీద రమేష్, లక్ష్మణ్, మరియు కమ్మ సమైక్య వేదిక అధ్యక్షులు మన్నవ సాంబశివరావు ,ప్రధాన కార్యదర్శి మాకినేని వెంకటనారాయణ, కోశాధికారి కాపా వెంకటేశ్వర్రావు ,మదమంచి ఆనందరావు,కాపారామారావు ,వైకుంఠ సాంబశివరావు, పాములపాటి మల్లికార్జునరావు, మక్కపాటి మల్లేశ్వరరావు సింగారావు, కాటూరి సీతారామారావు ,కిలారు కుప్పుస్వామి ,ధనాల బాలయ్య చౌదరి, అమర్నాథ్, బండ్ల శివ నాగమల్లేశ్వరరావు, నువ్వుల శ్రీనివాసరావు, నంబూరి ప్రసాద్ , మన్నావ వినయ్, హనుమంతరావు, కూకట్ల శివ నాగేశ్వరరావు, బండారి సతీష్ ,మన్నవ వెంకటరమణ, నాగరాజు, వైకుంఠ మధు, కాపా కోటేశ్వరరావు, ఈదర సత్యనారాయణ ,వైకుంఠ శరత్ బాబు, బ్రహ్మయ్య తదితరులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ రెండేళ్ల పాలన తేలిపోయింది

### అమలుకు నోచుకొని ఆరు గ్యారెంటీలు
### కల్యాణలక్ష్మి తులం బంగారం
### ఏది.ఆడబిడ్డలకు రూ.2500
### మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్

నమస్తే భారత్:-మరిపెడ: కాంగ్రెస్ రెండేళ్ల పాలన తేలిపోయిందని ఆరు గ్యారెంటీలు అటుకెక్కినట్లు మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్ ఆరోపించారు. ఆదివారం మరిపెడ మున్సిపల్ కేంద్రం లోని వివిధ వార్డుల్లో ఆయన పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తో కలిసి ఆయా వార్డుల ప్రజలు , పార్టీ శ్రేణులతో మాట్లాడారు. రెండేళ్ల పాలన ఎలా ఉందో ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ లక్ష్మి ద్వారా తులం బంగారం ఎంత మందికి అందిందని. ప్రతి ఇంటి ఆడబిడ్డకు రూ.2500లు ఆసరా పింఛన్లు రూ4వేలు, అంగవైకల్యం కలిగిన వారికి రూ.6000వేలు ఎక్కడైనా ఇచ్చారా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. దీంతో మహిళలు లేదంటూ సమాధానం ఇచ్చారు. రైతు బంధు పథకం రూ.15000వేలు ఇవ్వటం లేదని పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదని రెడ్యా నాయక్ విచారం వ్యక్తం చేశారు.రెండు సంవత్సరాల పాలన లో కాంగ్రెస్ తన అసమర్ధత ను నిరూపించుకున్నారు. అధికారం కోసం అలవికాని 420 హామీలు ఇచ్చి అమలు చేయలేక అపసోపాలు పడుతుందన్నారు.డోర్నకల్ నియోజక వర్గం స్థానికేతురుల పాలన లో వెనుకబాటుకు గురైందని విచారం వ్యక్తం చేశారు. మరిపెడ పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్న దృడ సంకల్పంతో పురపాలక కేంద్రం



గా ఏర్పాటు చేసి కోట్లాది నిధులు మంజూరి చేసి సుస్థిరమైన ప్రగతి సాధించేలా కృషి చేసినట్లు తెలిపారు. పట్టణ కేంద్రలో వంద పడకల ఆసుపత్రి మంజూరి చేయించి అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తో శంకు స్థాపన చేయించినట్లు పేర్కొన్నారు. మరిపెడ సబ్ కోర్టుమంజూరి చేసి స్థల పరిశీలన చేశామని పేర్కొన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటు లో ఉండి అభివృద్ధి లక్ష్యంగా పని చేశానని స్పష్టం చేశారు. డోర్నకల్ పరాయి పాలన లో అన్ని వర్గాల్లో వెనుకబాటుకు గురవుతుందని ఇది తనకెంతో ఆవేదన కలిగిస్తుందన్నారు. రానున్న పురపాలిక ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మన పాలన మనం చేసుకుందని ఓటర్లను అభ్యర్థించారు. అందుబాటు లో ఉండేది అభివృద్ధి చేసేది ఎవరో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, జిల్లా నాయకులు గు గు లోతు రాంబాబు, తేజవాతు రవీంద్ర నాయక్, ఉగ్గంపల్లి సర్పంచ్ ఆయుబ్ పాషా, పానుగోతు వెంకన్న, జాతోటు బాలాజీ, మాచర్ల భద్రయ్య, ఎల్వి వెంకన్న, సయ్యద్ లతీఫ్, మక్స్ ద్, దిగజర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యన్. టీ. ఆర్. విగ్రహానికి నివాళులు అర్పించిన

## రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ల బజ్జమ్మ

దేవనకొండ జనవరి 18(నమస్తే భారత్):-దేవనకొండ మండల కేంద్రం నందు ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌరవ నీయులు "డా "నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా రామారావు విగ్రహానికి పూల దండ వేసి నివాళు అర్పించిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలుగు తేజాన్ని, తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన మహానాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్లో సరికొత్త రాజకీయ చైతన్యానికి తెరలేపినఘనత ఆయనకే అన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్--పట్వారి వ్యవస్థ రద్దు, కార్మికులకు పక్కా గృహాలు వంటి సంక్షేమ పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. ఈ పథకాల ద్వారానే అన్న ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా



నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ళ రామచంద్రనాయుడు,మండల కన్వీనర్ విజయభా స్కర్ గౌడ్,మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప,మాజీ సింగిల్ విండోచైర్మన్ అలారు దిన్నె మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ పల్లెదొడ్డి రాజశేఖర్ గౌడ్, ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు,ఆకుల వీరేష్, కరివేముల గిడ్డయ్య, బడేసాబ్, నెల్లిబండ మల్లికార్జున, వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,వివిధ హొదాలో ఉన్న టీడీపీ కుటుంబ సభ్యులు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# వైద్య చికిత్సకు రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేత



నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.: క్యాన్సర్ తో బాధపడుతున్న భద్రాచలం కు చెందిన శేషు కుమార్ వైద్య చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయిత అందించింది. క్యాన్సర్ తో బాధపడుతున్న శేషు కుమార్ కు ఆర్థిక చేయూత అందించాలని వారి కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజును కోరారు. ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన ఆయన వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ శ్రీనివాసరాజును ఆర్థిక సాయం అందించాలని సూచించారు. ఈ నేపధ్యం లో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రవీంద్రనాథ్ చేతుల మీదుగా రూ పదివేల చెక్కును అందజేశారు.

# మహమ్మద్ లాల్ బి నీ పరామర్శించిన మాజీ ఎ. రెడ్యానాయక్



నమస్తే భారత్:-మరిపెడ మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ లాల్ బి కంటి సమస్యతో బాధపడుతూ ఇటీవలే కంటి ఆపరేషన్ చేయించుకున్నారని తెలుసుకొని, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ ఆమెను మరిపెడలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట గుడిపూడి నవీన్, కుర్తి మహేందర్ రెడ్డి, గుగులోతు వెంకన్న, గుగులోతు రాంబాబు,తేజావత్ రవీందర్, ఉప్పుల నాగేశ్వరరావు, పానుగోతి వెంకన్న, జాటోద్ బాలాజీ, మక్సుద్, లతీఫ్, సత్యం, రవి, ఇంత్యాజ్, పేపర్ శ్రీను వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం
జనవరి 19, 2026
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# మేడారం కేంద్రంగా తెలంగాణ కేబినెట్ గిరిజనుల వద్దకే ప్రజా పాలన

## తెలంగాణ ప్రజా ప్రభుత్వం మొట్ట మొదటిసారిగా రాష్ట్ర చరిత్రలోనే మేడారంలో చారిత్రక ఘట్టం పూనుకుంది ప్రజా అభివృద్ధి



ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్: ప్రజల ఆకాంక్షలకు పెద్ద పీఠ వేస్తున్న కాంగ్రెస్ సర్కార్ ప్రజా పక్షం అని నిరూపించుకుంది దా ధనుసరి అనసూయ సీతక్క నాయకత్వంలో ములుగు కేంద్రంగా మేడారం జాతరలో శ్రీ సమ్మక్క సారలమ్మ గుడి పునరుద్దరణ కార్యక్రమం ప్రతిష్టమకంగా తీసుకున్న మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీఅనుముల రేవంత్ రెడ్డి ముందు చూపుతో గిరిజన ప్రజల మీద ఉన్న మక్కువతో కోట్ల రూపాయలు కేటాయించిన గొప్ప పాలకుడు మన ముఖ్యమంత్రి గత 6 నెలల నుండి నిరంతరం అధికార యంత్రాంగం తో శ్రీ సమ్మక్క సారలమ్మ గుడి పునరుద్ధరణ కార్యక్రమలు తానే స్వయంగా చూస్తూ సంస్కృతి రక్షణ కోరకు త్యాగశీ చేస్తున్న మన మంత్రి సీతక్క గారికీ గిరిజన ప్రజల పక్షన ,భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గిరిజన ప్రజల వద్దకే పాలన తీసుకు వచి మొదటి సారిగా రాష్ట్ర మంత్రి వర్గం తో కేబినెట్ సమావేశం నిర్వహణ చేయడం చారిత్రక ఘట్టం గిరిజన ప్రాంతాలు మరియు వారి అభివృద్ధి కోరకు ప్రజా ప్రభుత్వం పని చేయడం దేశంలో ఆదర్శం.

గిరిజన సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షణ చర్యలు చేపట్టిన ప్రజా ప్రభుత్వం అన్నారు 2026 శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మేడారంకి వస్తున్న భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నాము అన్నారు భక్తులు మా ప్రభుత్వ యంత్రాంగం ప్రజాప్రతినిధులు అందరూ అందుబాటులో ఉండి సహకారం అందిస్తున్నారు అన్నారు. పోలీసు, రెవిన్యూ, హెల్త్, ఎండోమెంట్, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ తో పాటుఅన్ని ప్రభుత్వ శాఖల సేవలు ప్రజలకు భక్తులకు అందుబాటులో ఉంచాము అన్నారు జాతర లో భక్తులకు ఆదివాసీ సంప్రదాయం ఆయన ఇప్ప పువ్వు లడ్డు, ఇప్ప చాయ్, బొంగులా చికెన్ ప్రత్యంగా ఏర్పాటు చేశాము అన్నారు, గిరిజన సంస్కృతిక ఆటలు పాటలు, నృత్యాలు ప్రదర్శనకు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు, గిరిజన సంస్కృతిలో వేల్పుల రక్షణ కోరకు 83 వేల్పులను సమ్మేళనంలో పాల్గొనేలా చేయడం జరుగుతుంది అన్నారు. శ్రీ సమ్మక్క, సారలమ్మ ఆశయా సాధన కొరకు కృషి చేయడం జరుగుతుంది. రాజకీయాలకు అతీతంగా మేడారం జాతర ను అభివృద్ధి చేస్తాం అన్నారు.

# సూర్యాపేటఎమ్మార్పీఎస్ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న శంషాబాద్ ఎమ్మార్పీఎస్ నాయకులు



నమస్తే భారత్,రాజేంద్రనగర్, జనవరి 18, ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లాలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎం.ఆర్.పి.ఎస్, ఎం ఏస్ ఎఫ్ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లాలో ఆదివారం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి సమావేశ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ నియోజకవర్గం

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మద్దిలేటి మాదిగ జాతీయ నాయకులు, ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాళ్ళ బాబు మాదిగ, ఎంఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు శంషాబాద్ మండల ఇన్చార్జి కొత్తూరు రమేష్ మాదిగ, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు దర్గా గణేష్ మాదిగ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేపలు, చికెన్, మాంసం దుకాణాలపై విస్తృత తనిఖీలు,12 కేసులు నమోదు..

## - తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్





నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా, ఆదివారం తూనికలు కొలతలు శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం సంత ప్రాంతం, కొత్తగూడెం పట్టణం అన్నపూరెడ్డిపల్లి మండలంలోని చేపలు, చికెన్, మాంసం విక్రయ దుకాణాలపై విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించడమైందని తూనికలు కొలతలు శాఖ అధికారి కే.మనోహర్ తెలిపారు.

ఈ తనిఖీలలో తూనికలు కొలతల చట్టం, సంబంధిత నిబంధనలను ఉల్లంఘిస్తూ ధృవీకరణ లేని తూకపు యంత్రాలు వినియోగించడం, సరైన ముద్రలు లేకుండా తూకాలు నిర్వహించడం, కొలతల్లో తేడాలు చూపించడం వంటి అక్రమాలు గుర్తించబడినట్లు తెలిపారు. ఈ ఉల్లంఘనలపై మొత్తం 12 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

తూనికలు కొలతల చట్టాన్ని ఉల్లంఘించిన వ్యాపారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన స్పష్టం చేశారు.

వినియోగదారులను మోసగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. అన్ని వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ ధృవీకరణ పొందిన తూకపు యంత్రాలనే వినియోగించాలని, నిర్ణీత కాలవ్యవధిలో పునఃధృవీకరణ చేయించుకోవాలని సూచించారు. వినియోగదారులు కూడా తూకాల్లో అక్రమాలు గమనించినట్లయితే జిల్లా తూనికలు కొలతలు శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కోరారు. భవిష్యత్తులో కూడా జిల్లాలోని సంతలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్ తెలిపారు.

# క్రీడల్లో యువతను ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య లక్ష్యం...

## కరకగూడెం యూత్ టీంకు వాలీబాల్ కిట్ అందించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



నమస్తే భారత్ : కరకగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గౌరవ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కరకగూడెం యూత్ టీంకు వాలీబాల్ కిట్‌ను అందించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ గారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ యువత అభివృద్ధి, క్రీడా రంగ ప్రోత్సాహానికి కట్టుబడి ఉందని తెలిపారు.. గ్రామీణ ప్రాంత యువత ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత, మండల నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, కునుసోత్ సాగర్, పడిగ సమ్మయ్య, గొగ్గలీ రవి, కొమరం వెంకటేశ్వర్లు, భూక్య రామదాసు, గొగ్గలి కార్తీక్, కార్యకర్తలు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# కోటి తీర్థాలు కలిసి ప్రవహిస్తాయని పురాణాలు తెలుపుతున్నాయి.. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



నమస్తేభారత్: భద్రాద్రి కొత్తగూడెం: శ్రీరామచంద్రమూర్తి దివ్య సన్నిధానంలో ప్రవహిస్తున్న గోదావరి నది అపారమైన మహిమ కలిగినదని, ఈ నదిలో నిత్యం ఒక కోటి తీర్థాలు కలిసి ప్రవహిస్తాయని పురాణాలు తెలియజేస్తున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఆదివారం నాడు రాత్రి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య క్షేత్రం గోదావరి నది తీరంలో గోదావరి మాత నది హారతి ప్రాచుర్యాన్ని వేద పండితులు ఉచ్చరిస్తూ జరిపిన నదిహారతి కార్యక్రమంలో భక్తులతో పాటు ఆయన పాల్గొని కార్యక్రమాన్ని తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వేదకాలం నుంచే గోదావరి నదిని తల్లి సమానంగా భావిస్తూ, వేదాల్లో నదికి సంబంధించిన అనేక సూక్తులు, ప్రార్థనలు ఉన్నాయని ఆయన అన్నారు. 'సూక్తి' అంటేమంచి మాటలు, కష్టాలు కలగనీయ కుండా కాపాడమని తల్లిని ప్రార్థించే భావం అందులో ప్రతిఫలిస్తుందని, రామాయణ కాలంలో అరణ్యవాసానికి వచ్చిన సందర్భంలో సీతాదేవి కూడా గోదావరి నదిని దేవతగా భావించి, నదిలో లభించే వనరులు మానవ జీవనానికి ఆధారమని వేద పండితులు పేర్కొన్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని, మన జీవనానికి తోడ్పడే ప్రకృతి అంశాలను భగవంతుడిగా భావించి ఆరాధించడం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టత అని అన్నారు. అనంతరం అర్చక స్వాములు వేదమంత్రాల ఉచ్ఛారణతో కార్యక్రమాన్ని ప్రారంభించి, శంఖనాదం మధ్య పుష్పాలు సమర్పిస్తూ గోదావరి నదికి ఘనంగా హారతి నిర్వహించారు. గోదావరి హారతి సందర్భంగా అర్చకులు నది హారతి ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా "రామ లక్ష్మణ జానకి జైబోలో హనుమాన్ కి జై" అనే జయజయధ్వానాలతో గోదావరి పరివాహక ప్రాంతమంతా మారుమోగి, నది తీర ప్రాంతాలు భక్తి భావం తో ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయి భక్తులు మైమరిచిపోయారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, దేవస్థానం రవీందర్, ఈవో గ్రామపంచాయతీ శ్రీనివాస్ మరియు అధికారులు, అర్చక స్వాములు భక్తులు పాల్గొని గోదావరి నది హారతి కార్యక్రమాన్ని తిలకించారు.



## తెలుగు ఆత్మగౌరవ శిఖరానికి

# 'టేకులపల్లి' అక్షరార్చన

## అన్నగారి ఆశయాల బాటలో పసుపు సైన్యం!



నమస్తే భారత్: టేకులపల్లి,జనవరి18:

ఆయన పేరు ఒక ప్రభంజనం.. ఆయన రూపం ఒక ధైర్యం..ఆయన మాట తెలుగు జాతికి ఒక వేదం!తెలుగువాడి సత్తాను ప్రపంచానికి చాటిచెప్పిన ధీశాలి,విశ్వవి ఖ్యాత నటసార్వభౌమ,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగాటేకులపల్లి మండలంలో తెలుగు తమ్ముళ్లు ఆ మహనీయుడికిఘనంగా స్మృత్యంజలి ఘటించారు. జన హృదయ విజేతకు ఘన వందనం: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిపూడి మోహన్ రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి,భక్తిశ్రద్ధలతో పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా మోహన్ రావు గారు మాట్లాడుతూ.."రాజకీయాలంటే కేవలం అధికారం కాదు,అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యమనినిరూపించిన యుగపురుషుడు ఎన్టీఆర్.'సమాజమే దేవాల యం-ప్రజలే దేవుళ్లు'అనే సూక్తిని రాజకీయాల్లోకి తెచ్చిన మానవతా వాది ఆయన.పేదవాడి ఆకలి తీర్చిన2 కిలో బియ్యం పథకం నుండి, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన విప్లవాత్మక నిర్ణయం వరకు..ఆయన వేసిన ప్రతి అడుగు ఒక చరిత్ర."అనికొనియాడారు. **ఆశయ సాధనే మా లక్ష్యం:** ఆ మహానాయకుని స్మృతిలో పసుపు సైన్యం పునరంకితమైంది.ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని,ఆయన అడుగుజాడలలోనే తెలుగు తమ్ముళ్లు నడుస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినఅన్నగారికి మండల నేతలు తమ హృదయపూర్వక గౌరవ వందనాలు తెలియజేశారు.పాల్గొన్న ముఖ్య నేతలు: ఈ కార్యక్రమంలో గోరంట్ల రవి,గుడిపూడి కృష్ణార్జునరావ్,ఏపూరి వెంకన్న,కూచిపూడి నాగయ్య,రాయల రాజేష్,మూడ్ కుమార్, రాయల నాగయ్య,బొగ్గారపు అజయ్,తోటకూరి జయంత్,సామినేని సతీష్,తోటకూరి సందీప్,గుడిపూడి హరీష్,బోడ హిమ సాయి,నెల్లూరి శ్రీను,రాయల శ్రీవాస్,రాయల ఉద్యన్ అద్రివ్,తోటకూరి ఆయుష్,రవి తదితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నగారికి అంజలి ఘటించారు.

# ఎన్ఐ ఆర్ డి పి ఆర్ ఆధ్వర్యంలో గోవా ప్రతినిధుల బృందం సందర్శన

## నర్కుడ గ్రామంలో అభివృద్ధి పనుల పరిశీలన

## పెద్ద ఎత్తున స్వాగతం పలికిన గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్



**నమస్తే భారత్,రాజేంద్రనగర్, జనవరి 18:** ఎన్ఐఆర్డిపిఆర్ ఆధ్వర్యంలో గోవా నుండి విచ్చేసిన 43 మంది అధికారులు మండల పరిధిలోని నర్కుడ గ్రామాన్ని సందర్శించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో ఆదివారం ఎన్ఐ ఆర్ డి పి ఆర్ సంస్థ ఆధ్వర్యంలో గోవా నుండి వచ్చిన అధికారుల బృందానికి గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ జనవరి 15 నుంచి 19 వరకు సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన ఎన్ఐఆర్ డి పి ఆర్ సంస్థ అధికారులకు స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణలో వివిధ గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకోవడానికి పలు గ్రామాలను సందర్శించడం జరుగుతుందని అందులో భాగంగానే నరుకుడ గ్రామాన్ని సందర్శించారని తెలిపారు. ఇందులో భాగంగా నర్సరీల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, పలు కార్యక్రమాలు జరుగుతున్న తీరును తెలుసుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఆర్డీ ప్రతినిధి విద్యుల్లత, గోవా బృందం తరఫున శ్రీలక్ష్మి శ్రీకాంత్ బృందంతోపాటు, నర్కుడ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఉప సర్పంచ్ నీరటి మహేష్, వార్డు సభ్యులు వెంకటయ్య, సంధ్య, నవీన్, లత కుమారి, తొంట జంగమ్మ, బోర్ కుంట నాగరాజు, నీరటి లక్ష్మణ్, అఖిల గణేష్, వినోద్ శాలిని, శ్రీకాంత్, సంఘం సభ్యులు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల లీడర్లు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా 'చలో ఖమ్మం'

## టేకులపల్లి నుండి కదిలిన ఎర్రదండు..!

### వంద ఏళ్ల చరిత్ర.. పేదల పక్షాన పోరాటమే సిపిఐ లక్ష్యం - జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్



నమస్తే భారత్: టేకులపల్లి,జనవరి18: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి 100సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు టేకులపల్లి మండల కేంద్రం నుండి పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్ జెండాఊపి యాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ చరిత్ర త్యాగాల పునాదుల మీద నిర్మించబడిందని కొనియాడారు. 1925లో ప్రారంభమైన పార్టీ,నేడు 101వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న వేళ,సామాజిక న్యాయం,సమానత్వం మరియు లౌకికత్వం అనే సిద్ధాంతాలతో దేశ ప్రజలకు మార్గదర్శిగా నిలిచిందని పేర్కొన్నారు. త్యాగాల చరిత్ర:పేదల కోసం పోరాటం,కార్మికుల హక్కుల కోసం ఉద్యమం,రైతుల బతుకుల కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టు పార్టీది. యువతకు పిలుపు:యువత పెద్ద ఎత్తున పార్టీలోకి వచ్చి,ప్రజాసంఘాలను,మహిళా సంఘాలను బలోపేతం చేసి ప్రజల పక్షాన నిలబడాలని కోరారు. బహిరంగ సభకు మద్దతు:ఖమ్మం సభను విజయవంతం చేయడం ద్వారా పాలక వర్గాలకు కమ్యూనిస్టుల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమం లో మండల నాయకులు అయితా శ్రీరాములు,నాగార్జు న చారి,దేగల రమేష్,భాస్కర్,శ్రీను,సుందర్ పాల్,మధు,సతీష్,రవీందర్, చింత కన్నయ్య,నాగేశ్వరావు,యువరాజు మరియుమహిళానాయకులు ఇందిరా,సుగుణ,అరుణ,మల్లేశ్వరి,రాంబాయ్,నరసమ్మ,వెంకట రమణ,మోతి,సోనీ,కృష్ణవేణి,జయమ్మ,అవంతిక,లలిత,బిచ్చలి విజయ,స్వరూప తదితరులు ఉత్సాహంగా సభకు బయలుదేరారు.

# రాతనలో ఎన్టీఆర్ తెలుగు తేజోమూర్తికి నివాళులు



తుగ్గలి జనవరి 18 (నమస్తే భారత్):తుగ్గలి మండల పరిధిలోని రాతన గ్రామంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే కె,ఈ శ్యాం కుమార్, గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, రైతు విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.మనోహర్ చౌదరి, మాజీ జెడ్పి చైర్మన్ బత్తిని వెంకటరాముడు, సీనియర్ టిడిపి నాయకులు తిమ్మయ్య చౌదరి, గోవిందు రెడ్డి, కృష్ణమూర్తి చౌదరి,ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ మనకు దూరమై 30 ఏళ్లు అవుతున్నా తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. పార్టీ పెట్టిన 9నెలల్లోనే అధికారం లోకి వచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని చెప్పారు. సుపరిపాల నకు అర్థం చెప్పిన వ్యక్తిఎన్టీఆర్ అని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, అందరికి న్యాయం ఆయన సిద్ధాంతాలని వివరించారు. గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతు'కారణజన్ముడు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి, అన్న నందమూరి తారక రామారావు. ఆమహనీయుడి 30వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. సినీ వినీలా కాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన అన్నఎన్టీఆర్..తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు.

తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడు. కిలో రెండు రూపాయ ల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితర సాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శం.

ఆయన వేసినబాట అనుసరణీయం. మరొక్కమారు ఆయనకు స్మృత్యంజలి ఘటిస్తున్నాను' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు కొట్టాల వెంకట్రామ చౌదరి, స్థానిక టిడిపి నాయకులు రాతన శ్రీనివాసులు, దేవేంద్ర, రాతన కొత్తూరు కోటేశ్వరరావు, సుంకన్న, వన్నూరప్ప, నగేష్, మండల నాయకులు చంద్రశేఖర్ యాదవ్, శివరాముడు చౌదరి, చెన్నంపల్లి సంజీవ చౌదరి, సోమశేఖర్ గౌడ్, తుగ్గలి వల్లే వెంకటేష్, ఎడవలి తిమ్మప్ప, జొన్నగిరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి డిజిటల్ రూపాయి యాప్

ముంబై, : భారతీయ రిజర్వ్ బ్యాంక్ ముంబైలో నిర్వహించిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయిని ప్రారంభించింది. ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయి ప్రత్యేకత ఏమిటంటే, మీరు ఇంటర్నెట్ లేదా మొబైల్ నెట్‌వర్క్ లేకుండా కూడా డిజిటల్ చెల్లింపులు చేయవచ్చు. మీరు దీన్ని నగదు రూపాయిల వలె ఖర్చు చేయవచ్చు. దీని కోసంమీరు ఏదైనాక్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి లేదా బటన్ ప్రెస్ చేయాలి. అప్పుడు మీ చెల్లింపు విజయవంతంగా పూర్తవుతుంది. మీరుమీ డబ్బును డిజిటల్ పద్ధతిలో మీ వాలెట్‌లోఉంచుకోవచ్చు. డిజిటల్ రూపాయి లేదా భారతదేశ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ.మీరు దీనిని భారతీయ రూపాయిడిజిటల్ అవతార్‌అని కూడా చెప్పవచ్చు. మీరు ఇంటర్నెట్ లేకుండా కూడా డిజిటల్ రూపాయిని ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, ఇది మీ పర్సులో ఉంచిన నగదు లాంటిదే. తేడా ఏమిటంటే ఇది డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంది. మీరు దీన్ని మీ డిజిటల్ వాలెట్‌లో ఉంచుకుని ఆఫ్‌లైన్‌లో ఉపయోగించవచ్చు. అలాగే, మీ ప్రతి లావాదేవీకి బ్యాంక్ ఖాతాకుయాక్సెస్ ఉండవలసిన అవసరం లేదు.ఈ యాప్‌ల లోమిమ్మల్ని మీరు నమోదు చేసుకున్న తర్వాత, మీరు ఏదైనా వ్యక్తి లేదా వ్యాపారానికి డబ్బు చెల్లించగలరు.ఈ ఫీచర్ గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇక్కడ ఇంటర్నెట్, మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయి.ప్రత్యేకలక్షణం ఆఫ్‌లైన్ చెల్లింపు. దీనికోసం టెలికాం కంపెనీల సహాయం, ఆధారిత చెల్లింపునకు ఉపయోగపడు తుంది. అంటే, మీరు ఆఫ్‌లైన్ చెల్లింపు చేయడానికి ఇంటర్నెట్ అవసరం లేదు. దీనివల్ల డబ్బు లావాదేవీలు సులభంగా జరుగుతాయి. డిజిటల్ రూపాయి దేశంలోని చాలా బ్యాంకుల్లో వాలెట్‌లుగా అందుబాటులో ఉంది.ఎస్బీఐ,ఐసిఐసిఐ బ్యాంక్, ఎఆఈఅఫస్ట్ బ్యాంక్, జఖా బ్యాంక్, ఊఆఈఅ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్‌ఆఫ్ బరోడా, కోటక్ మహీంద్రా బ్యాంక్, కెనరా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్‌లలో ఇది ప్రారంభమవుతోంది.

### ఖమ్మం బహిరంగ సభకు బయలుదేరిన

# శంషాబాద్ సిపిఐ నాయకులు

## జెండా ఊపి ప్రారంభించిన నర్రగిరి అన్నపు ప్రభు



నమస్తే భారత్,రాజేంద్రనగర్, జనవరి 18, హలో సిపిఐ చలో ఖమ్మం భారీ బహిరంగ సభకు శంషాబాద్ సిపిఐ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని సిపిఐ నేతలు ఖమ్మంలో జరిగే సిపిఐ మహాసభకు ఆదివారం బయలుదేరుతున్న కార్యకర్తలకు నాయకులకు సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి, పవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అన్య ప్రభు జెండా ఊపి మహాసభకు పంపించారు. ఈ సందర్భంగా నర్రగిరి అన్యపు ప్రభు మాట్లాడుతూ వందేళ్ళ పండుగ జరుపుకుంటున్న సిపిఐ పార్టీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం పట్టణంలో జరిగే మహాసభకు శంషాబాద్ నుంచి సిపిఐ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరని జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి గిలకరాజు, బిఓసి కార్యదర్శి నరేష్ నాయక్, సిపిఐ కార్యకర్తలు, కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# అమెరికా మిలిటరీ టెక్నాలజీకే ఎసరు

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక.. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రపంచ దేశాలన్నీ అమెరికాకే వ్యతిరేకంగా మారుతున్నాయి. మరోవైపు అన్నీ తమకే కావాలన్న స్వార్థంతో ట్రంప్ ప్రపంచ దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. ప్రపంచంలో అరుదుగా లభించే ఎర్త్ మినరల్స్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న చైనాకు చెక్ పెట్టేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. చైనాపై భారీగా సుంకాలు విధిస్తున్నారు. దీంతో చైనా కూడా ఎక్కడా తగ్గడం లేదు. అగ్రరాజ్యానికే సవాల్ విసురుతోంది. తాజాగా తీసుకున్న నిర్ణయంతో అమెరికా మిలిటరీ టెక్నాలజీకే ఎసరు వచ్చేలా ఉంది. చెనా తాజాగా రేర్ ఎర్త్ ఎగుమతులపై నియంత్రణలు కఠినం చేసింది. ఈ లోహాలే ఆధునిక మిలిటరీ, సెమీకండక్టర్, గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీలకు ప్రాణాధారం.అమెరికా,యూరప్, జపాన్ వంటి దేశాలు ఇప్పటి వరకు ఇవి ఎక్కువగా చైనాపై ఆధారపడ్డాయి. ఇప్పుడు బీజింగ్ పట్టుబిగించడంతో ఆ ఆధార వ్యవస్థే కదిలిపోయింది.రేర్ ఎర్త్ మెటల్స్ లో నియోడియమియం, ప్రాసియోడియమియం, డిస్ప్రోస్యియం వంటి లోహాలు ప్రధానమైనవి. వీటితో జెట్ ఇంజిన్లు, క్షిపణి నియంత్రణ వ్యవస్థలు, రాడార్ సెన్సర్లు, మొబైల్ ఫోన్లు నిర్మించబడతాయి. ప్రపంచంలోని సుమారు 70% సరఫరా చైనాకు చెందిన గనుల నుంచే వస్తుంది. ఒక గనిలో ఉత్పత్తిని తగ్గించినా ప్రపంచ మార్కెట్లో ధరలు క్షణాల్లో పెరుగుతాయి.టెక్నాలజీ ఆధిపత్యం కోసం ప్రతిదశలో చైనాకు సవాలు విసిరిన అమెరికా ఇప్పుడు రేర్ ఎర్త్ సరఫరాలో బంధింపబడిన స్థితిలో ఉంది. మిలిటరీ సాధనాలు, జాతీయ రక్షణ పరిశ్రమల ఉత్పత్తి ఆలస్యమవుతోంది. టెక్ కంపెనీలు ప్రత్యామ్నాయ మూలాలు కనుగొనడానికి ప్రయత్నిస్తున్నాయి. కాని తక్షణ పరిష్కారం లేదు. దీంతో వాషింగ్టన్ మళ్లీ భారత్ వంటి మిత్రదేశాల సహకారం కోసం చూస్తోంది.అమెరికా గతంలో వాణిజ్య టారిఫ్‌లతో భారత ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెచ్చింది. ఇప్పుడు ఆర్థిక పరిస్థితులు మారడం తో భారత్ సహకారం తప్పనిసరైంది. భారత్‌లోని ఆంధ్రప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్‌లలో రేర్ ఎర్త్ ఖనిజ వనరులను అభివృద్ధి చేసే దిశగా ముందుకువెళ్తోంది. ఇది భారత్‌కు ద్విగుణ ప్రయోజనం. ఒకటి వ్యూహాత్మక చర్చల్లో ప్రాధాన్యం పెరగడం. రెండోది అంతర్జాతీ య పెట్టుబడులు ఆకర్షించగలగడం.చైనా "టెక్నాలజీ ఆయుధం"గా రేర్ ఎర్త్‌ను ఉపయోగించడం ప్రారంభించింది. దీంతోఅమెరికా, యూరప్ తమ పరిశ్రమల్లో కొరతను ఎదుర్కొంటున్నాయి. గ్రీన్ ఎనర్జీ (ఇవి వాడే బ్యాటరీలు, టర్బైన్‌లు) ప్రాజెక్టులు మందగిస్తున్నాయి. టెక్ మార్కెట్లలో అనిశ్చితి పెరిగింది. ఈ పరిణామాలు చైనా "సైలెంట్ వెపన్" ప్రభావాన్ని మరోసారి నిరూపిస్తున్నాయి.రేర్‌ఎర్త్ యుద్ధం కేవలంమినరల్ సప్లై పోరు కాదు.. ఇది భవిష్యత్తు టెక్నాలజీ ఆధిపత్యంపై పోరాటం. చైనా ఒకే నిర్ణయంతో ప్రపంచ సరఫరా గొలుసును కుదిపేసింది.

# అదానీ సేవలో తరిస్తున్న మోడీ సర్కార్




### భారత గ్రిడ్‌కు గొడ్డా ప్లాంట్ అనుసంధానం కొత్త ట్రాన్స్‌మిషన్ పవర్ లైన్‌కు మార్గం సుగమం

న్యూఢిల్లీ : భారత్‌కు చెందిన బడా వ్యాపారవేత్త అదానీ సేవలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పరితపిస్తోంది. ఆయనకు కష్టం వస్తే ఆదుకునేందుకు ముందుండే కేంద్ర ప్రభుత్వం.. మరోసారి దానిని నిరూపించింది. జార్ఖండ్‌లోని గొడ్డా థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఇండియన్ నేషనల్ ఎలక్ట్రిసిటీ గ్రిడ్‌కు అనుసంధానించేందుకు లైన్ క్లియర్ చేసింది. ఇందుకు అదానీ పవర్ లిమిటెడ్ (ఎపిఎల్)కు అనుమతిని చ్చింది. అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం ఇప్పటివరకు ఈ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్ మొత్తం బంగ్లాదేశ్‌కు సరఫరా అయ్యేది. ఇప్పుడు దీనిని భారత గ్రిడ్‌కు అనుసంధానిస్తూ మోడీ సర్కార్ గ్రీన్ సిగల్ ఇవ్వటం గమనార్హం. తాజా నిర్ణయంతో ఏపీఎల్ ఇప్పుడు గొడ్డా ప్లాంట్‌ను భారతదేశ ఇంటర్-స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ (ఐఎస్‌టిఎస్)కు అనుసంధానించే కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్ (పవర్‌లైన్) ను వేస్తుంది. ఇది రాష్ట్రాల మధ్య విద్యుత్‌ను తరలించే హై-వోల్టేజ్ జాతీయ గ్రిడ్. ఇది ఇప్పటికే ఉన్న కహల్గావ్ ఏ- మైథాన్ బి 400 కెవి లైన్‌కు లైన్-ఇన్-లైన్-అవుట్ (ఎల్‌ఐఎల్‌ఓ) కనెక్షన్‌ను ఉపయోగించి చేయబడుతుంది. ఈ ట్రాన్స్‌మిషన్ లైన్ గొడ్డా జిల్లాలోని 56 గ్రామాల గుండా వెళ్లనున్నది. మోడీ సర్కార్.. అదానీ పవర్‌కు కొన్ని న్యాయ అధికారాలనూ కట్టబెట్టింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్, 1885 కింద టెలిగ్రాఫ్ అథారిటీకి ఉండే అధికారాలనే కేంద్రం అదానీ పవర్‌కు కల్పించింది. దీని అర్థం.. ప్రయివేటు ప్రాపర్టీ మీదుగా స్తంభాలు, లైన్లను వేసే అధికారం ఉంటుంది. అయితే దీనికి కొన్ని షరతులు ఉంటాయి. ఎలక్ట్రిసిటీ యాక్ట్, 2003లోని సెక్షన్ 164ను అనుసరించి ఈ అధికారాలను కట్టబెట్టారు.

కేంద్రం నిర్ణయంపై ఆందోళనలు: అయితే అదానీ పవర్‌కు మోడీ సర్కార్ మార్గం సుగమం చేసేలా అనుమతివ్వటంపై పలు అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే.. గొడ్డా ప్లాంట్ స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్)లో ఉన్నది.

మార్చి, 2019లో అప్పటి కేంద్రం ప్రభుత్వమే ఈ ప్రకటన చేసింది. ప్రత్యేకించి బంగ్లాదేశ్‌కు విద్యుత్‌ను ఎక్స్‌పోర్ట్ చేసేందుకు ఈ ప్లాంట్‌ను నిర్మించారు. అయితే గతేడాది ఆగస్ట్‌లో బంగ్లాదేశ్‌లో అక్కడి ప్రభుత్వం మారింది. కొత్త వచ్చిన తాత్కాలిక ప్రభుత్వం గొడ్డా ప్లాంట్ నుంచి విద్యుత్ కొనుగోలును తగ్గించటం, లేదా ఆపేయటం చేసింది. దీంతో బంగ్లాదేశ్‌కు అవసరం లేకుంటే.. వినియోగంలో లేని ఈ విద్యుత్‌ను భారత్‌లో విక్రయించటానికి అనుమతి కోసం అదానీ పవర్ అభ్యర్థించింది. అదానీ పవర్ కోసం పలు ప్రభుత్వ ఏజెన్సీలు కదిలాయి. నిబంధనలు, మార్గదర్శకాలను సవరించాయి.

కదిలిన ప్రభుత్వ యంత్రాంగాలు..మారిన నిబంధనలు, మార్గదర్శకాలు: భారత్‌లో విద్యుత్ విక్రయానికి అనుమతి కోసం గతేడాది ఆగస్ట్‌లో అదానీ కంపెనీ అనుమతి కోరింది. దీంతో విద్యుత్ మంత్రిత్వ శాఖ క్రాస్-బోర్డర్ ఎలక్ట్రిసిటీ ట్రేడ్ గైడ్‌లైన్స్‌ను గతేడాది ఆగస్ట్‌లో సవరించింది. ఇక గతేడాది ఆగస్ట్‌లోనే కేంద్ర విద్యుత్ సంస్థ (సిఇఎ) కూడా తన సాంకేతిక నిబంధనలను మార్చింది. కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్‌సి) సైతం తన నియమాలను అదే ఏడాది డిసెంబర్‌లో సవరించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో కేంద్రం ట్రాన్స్‌మిషన్ కనెక్షన్‌కు అధికారికంగా ఆమోదం తెలిపింది. తాజాగా కేంద్రం గ్రీన్ సిగల్ ఇవ్వటంతో అదానీ గొడ్డా ప్లాంట్ నుంచి భారత గ్రిడ్‌కు విద్యుత్ సరఫరాకు మార్గం సుగమమైంది. ఈ అనుమతి 25 ఏండ్ల పాటు చెల్లుబాటు అవుతుంది. ఎపిఎల్.. రైల్వే, రహదార్లు, ఏవియేషన్, రక్షణ వంటి స్థానిక, జాతీయ సంస్థల నుంచి తప్పక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ట్రాన్స్‌మిషన్ రూట్ అనేది జిఐబి ప్రొటెక్టెడ్ జోన్స్ గుండా వెళ్తే.. కంపెనీ సుప్రీంకోర్టు జారీ చేసిన పర్యావరణ నిబంధనలను తప్పక పాటించాల్సి ఉంటుంది.

ప్లాంట్ నేపథ్యం: అదానీకి చెందిన గొడ్డా ప్లాంట్ 1600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన థర్మల్ పవర్ స్టేషన్. ఇది జారండ్‌లోని గొడ్డాలో ఉన్నది. ఇది భారతదేశపు మొట్టమొదటి అంతర్జాతీయ విద్యుత్ ప్రాజెక్ట్. దీని ప్రధాన లక్ష్యం బంగ్లాదేశ్‌కు విద్యుత్‌ను సరఫరా చేయడం. ఈ ప్లాంట్ అదానీ గ్రూప్ అనుబంధ సంస్థ అయిన అదానీ పవర్ ద్వారా నిర్వహించబడుతోంది. 2019లో ఈ ప్లాంట్‌ను స్పెషల్ ఎకనామిక్ జోన్‌గా ప్రకటించారు. దీంతో పన్నులు, సుంకాలపై గణనీయమైన రాయితీలను ఈ ప్లాంట్ పొందింది. బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డు (బిపిడిబి)తో చేసుకున్న దీర్ఘకాలిక ఒప్పందం ప్రకారం ఈ ప్లాంట్ బంగ్లాదేశ్‌కు విద్యుత్‌ను సరఫరా చేస్తోంది. 2023లో ఇది పూర్తిస్థాయి వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించింది. 2024 ఆగస్ట్‌లో బంగ్లాదేశ్‌లో పాలనా మార్పుల తర్వాత.. మోడీ ప్రభుత్వం ఈ ప్లాంట్‌ను భారతీయ పవర్ గ్రిడ్‌కు తాత్కాలికంగా అనుసంధానిం చడానికి అనుమతినిచ్చింది. బంగ్లాదేశ్ నుంచి డిమాండ్ తక్కువగా ఉన్నప్పుడు లేదా చెల్లింపుల్లో సమస్యలు తలెత్తినప్పుడు ఈ ప్లాంట్ నుంచి భారత్‌లోని గ్రిడ్‌కు విద్యుత్ సరఫరా చేయడానికి ఇది వీలు కల్పించింది. కేంద్రం తాజా ఆమోదంతో ఈ అనుసంధానానికి 25 ఏండ్ల పాటు శాశ్వత ఆమోదం లభించినట్టయ్యింది. గొడ్డా ప్లాంట్‌పై పలు వివాదాలు: అదానీ గొడ్డా ప్లాంట్‌పై ఇప్పటికే అనేక వివాదాలు ఉన్నాయి. బంగ్లాదేశ్‌లో ఈ ప్లాంట్ నుంచి అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయడంపై విమర్శలు వచ్చాయి. ఇక భూసేకరణ చట్టం-2013 ను ఉల్లంఘించి మరీ బలవంతంగా భూములను స్వాధీనం చేసుకున్నారనే ఆరోపణలూ వెల్లువెత్తాయి. ఆ సమయంలో స్థానిక రైతులు, గిరిజనులు దీనిపై నిరసనలు కూడా చేశారు. ఇక విద్యుత్ ఎక్స్‌పోర్ట్ కోసం సెజ్ హోదా పొందినప్పటికీ.. ఈ ప్లాంట్ దేశీయంగా విద్యుత్‌ను విక్రయించేందుకు నిబంధనలను మార్చడం అదానీ గ్రూపునకు మాత్రమే లబ్దిని చేకూరుస్తుందని విశ్లేషకులు, మేధావులు ఆరోపిస్తున్నారు.

సోమవారం
జనవరి 19, 2026
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్



విశాఖపట్టణం, : ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే అతి పెద్ద డేటా సెంటర్ రావడం సంచలనంగా మారింది. ఇష్టం లేని వాళ్లు అదో నిరర్థక పెట్టుబడి అంటున్నారు. భారీ రాయితీలు ఇచ్చారని అంటున్నారు. ఎవరి వాదన వారు చెబుతున్నారు. కానీ ఆ పెట్టుబడి ఎంత ముఖ్యమైనదో.. ఇండస్ట్రీ గుర్తించింది. అందుకే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను వారు చూస్తున్నారు. ఏపీలో వేగంగా సాగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణాలు, ఎకో సిస్టమ్ ఏర్పాటు వంటివి ముందు ముందు పెట్టుబడుల వెల్లువకు కారణం కాబోతున్నాయని ఇప్పటికే ఇండస్ట్రీ వర్గాల్లో స్పష్టత ఉంది.ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పారిశ్రామిక వర్గాలకు మొదటి చాయిస్ గా మారింది. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. నిజానికి ఏపీకి రావాల్సిన అవసరం ఏ పారిశ్రామిక సంస్థకూ లేదు. ఎందుకంటే ఏపీకి మూడు వైపులా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు ఉన్నాయి. ఆ నగరాలు ఉన్న మూడురాష్ట్రాలు పారిశ్రామికంగా ఎంతో ముందు ఉన్నాయి. వాటి వైపు వెళ్లకుండా.. ఏపీకి పరిశ్రమల్ని తీసుకురాగలగడం చిన్న విషయం కాదు. కానీ పదహారు నెలల్లోనే అలాంటి సమస్యల్ని పరిష్కరించి ఏపీ పారిశ్రామిక వర్గాలను ఆకట్టుకుంటోంది.ఏపీతో చర్చలు జరిపేందుకు పెద్ద ఎత్తున పారిశ్రామికవర్గాలు ఆసక్తి చూపిస్తున్నాయి. గతంలో చర్చలు జరిపిన ఫాక్స్ కాన్ వంటి సంస్థలు ఇప్పుడు తమ పెట్టుబడుల ప్రణాళికల్ని వేగవంతం చేసేందుకు ముందుకు వస్తున్నాయి. గూగుల్ డేటా సెంటర్ కారణంగా అక్కడ తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు పెద్ద ఎత్తున ఇతర సంస్థలూ ముందుకు వస్తున్నాయి. కాగ్నిజెంట్ , యాక్సెంచర్ లాంటివే కాదు.. మధ్యస్థ ఐటీ కంపెనీలు కూడా పెద్ద ఎత్తున తమ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నాయి.విశాఖలో నవంబర్‌లో జరగనున్న పెట్టుబడుల సదస్సులో పాల్గొనే .. ప్రపంచప్రసిద్ధ పారిశ్రామిక వేత్తల సంఖ్య గూగుల్ పెట్టుబడి కారణంగా పెరిగే అవకాశం ఉంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా సీఐఐ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సదస్సు రాష్ట్ర పెట్టుబడుల చరిత్రను తిరిగరాసే అవకాశం ఉంది. అందు కోసం చాలా కాలం నుంచే ప్రభుత్వం కసరత్తు చేస్తోందిఐదు సంవత్సరాల్లో ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా నారా లోకేష్ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. ఎంవోయూలు చేసుకుని టైంపాస్ చేయాలని ఆయన అనుకోవడం లేదు. నేరుగా ఎగ్జిక్యూషన్ కే ప్రాధాన్యం ఇస్తున్నారు. పనులు ప్రారంభించేలా ఒప్పందాలు చేసుకుంటున్నారు. అందుకే.. పెట్టుబడులు గ్రౌండింగ్ కోసం ఎదురు చూడాల్సిన పనిలేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్ ఏపీని పెట్టుబడుల స్వర్గధామంగా మార్చనుంది.

# రాధా... ఎందుకింత బాధ



విజయవాడ, : బెజవాడ నాయకుడు వంగవీటి రాధా రాజకీయంగా చాలా నష్టపోతున్నారు. ఇప్పటికే దశాబ్ద కాలం నుంచి ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వంగవీటి రాధాకు ఎందుకో రాజకీయ పదవి దక్కడం లేదు. వంగవీటి రంగా కుమారుడిగా బలమైన కాపు సామాజికవర్గం నేతగా వంగవీటి రాధాకు సాధారణంగా పదవి వెతుక్కుంటూ రావాల్సి ఉంది. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అలా జరగడం లేదు. అందుకు కారణం కులం కార్డు ఇప్పుడు డైవర్ట్ అయిపోయిందంటున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎంట్రీతో వంగవీటి రాధాను పెద్దగా పట్టించుకోవడం లేదని ఆయన వర్గం నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి.వంగవీటి రాధా ఇప్పటికే అన్ని పార్టీలూ మారారు. కాంగ్రెస్, ప్రజారాజ్యం, వైసీపీ, టీడీపీ ఇలా నాలుగు పార్టీలు మారిన వంగవీటి రాధాకు చివరకు పోటీ చేయడానికి కూడా స్థానం దక్కని పరిస్థితి నెలకొనడంతో ఆయన రంగా అనుచరుల్లో బాధ అంతా ఇంతా కాదు. వంగవీటి కుటుంబానికి ఇప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లో ఒక పేరు ఉంది. రంగా పేరుతో పాటు ఆయన విగ్రహాలు కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. రంగాను పేదల దేవుడిగా భావిస్తారు. కేవలం కాపు సామాజికవర్గానికి మాత్రమే కాకుండా రంగాకు అన్ని కులాల నుంచి అభిమానులు ఇప్పటికీ ఉన్నారు. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అది రివర్స్ అయిందంటున్నారు. రాధా కూడా పెద్దగా రాజకీయాలను పట్టించుకోకుండా తిరుగుతుండటం అనుచరులను కొంత అయోమయానికి గురి చేస్తుంది.. ఇక ఇటీవల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వంగవీటి రాధాను పిలిపించుకుని మాట్లాడారు. దీంతో వంగవీటి రాధాకు కూడా పదవి రెడీ అయిందన్న ప్రచారం జరిగింది. ఆయనను అందుకే లోకేశ్ పిలిచి మరీ మాట్లాడారంటున్నారు. వంగవీటి రాధా హైదరాబాద్ లో ఉంటే అమరావతికి పిలిచి పదవిపై లోకేశ్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

గంట సేపు ఇద్దరి భేటీ కొనసాగింది. అయితే ఇటీవల వంగవీటి రాధా తన కుమార్తె వేడుకకు సందర్భంగా కొడాలి నాని, వల్లభనేని వంశీ హాజరు కావడంతో టీడీపీ సోషల్ మీడియాలో కొన్ని నెగిటివ్ కామెంట్స్ కనిపించాయి. అయినా వంగవీటి రాధాను టీడీపీ వదులుకోదని, ఆయనకు పదవి గ్యారంటీగా దక్కుతుందని అంటున్నారు. చూడాలి ఏం జరుగుతుందో?

## బాత్ రూమ్ లైట్ లో కెమెరా

# అడ్డంగా చిక్కిన ఓనర్

హైదరాబాద్: హైదరాబాద్‌లో షాపింగ్ మాల్స్ ట్రైల్ రూమ్‌లో సీసీ కెమెరాలు పెట్టి అడ్డంగా దొరికిపోయిన ఘటనలు అనేకం, ఆ తరువాత లేడీసీ హాస్టల్స్ , కాలేజి హాస్టల్స్ బాత్ రూమ్ లో సైతం సీసీ కెమెరాలు పెట్టి బుక్కైన సందర్భాలు అనేకం. అయితే తాజాగా హైదరాబాద్ లో అద్దె ఇంటి ఓనర్లు కొందరు బరితెగించి, ఏకంగా టెనెంట్స్ బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు పెడుతున్నారు. తాజాగా మధురానగర్ పీఎస్ పరిధిలోని జవహార్ నగర్ లో వెలుగు చూసిన ఘటన హైదరాబాద్ నగరంలో పెను సంచలనంగా మారింది. జవహార్ నగర్ లోని అశొ?క్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్నవారి బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు అమర్చిన తీరు టెనెంట్స్ లో ఆందోళన కలిగిస్తోంది. జవహార్ నగర్‌లోని అశోక్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్న ఫ్యామిలీని టార్గెట్ చేశాడు. వారి ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెళ్లి బాత్ రూమ్ లో సీసీ కెమెరా పెట్టాలని ఫిక్స్ అయ్యాడు. భార్య భర్తలిద్దరూ ఉదయం ఉద్యోగాలకు వెళ్లి, సాయంత్రం ఇంటికి రావడం గమనించాడు. ఈనెల 4వ తేదీన బాత్ రూమ్ లో హోల్డర్స్ మార్చాలి కొత్త హోల్డర్స్ వేయాలం టూ చెప్పి , ఇంటి తాళం తీసుకున్నాడు అశోక్. బాత్ రూమ్ లో లైట్ లోపల సీసీ కెమెరా అమర్చేందుకు ఎలక్ట్రీషియన్ చింటూ సహాయం తీసుకున్నాడు. హోల్డర్ మార్చి, బోల్డర్ లోపల సీసీ కె?మెరా అమర్చారు. సీసీ కెమెరా అమర్చడంతో స్క్రూలు పట్టకపోవడంతో,చుట్టూ టేప్ వేశారు. ఒక్క స్క్రూ మాత్రం బిగించి వదిలేశారు. అలా బాత్ రూమ్ లో ఉన్న బల్బుకు అమర్చిన సీసీ కె?మెరాను ఫోన్ కు అనుసంధానం చేసి, బాత్ రూమ్ లో మహిళ స్నానం చేసే సమయంలో వీడియోలు ఫోన్ లో చూసేవాడు. అలా ఫోన్ లో చూసిన వీడియోలను రికార్డ్ చేసేవాడు. ఇలా బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను గుట్టుచప్పుడు కాకుండా రికార్ట్ చేసేవాడు ఇంటి యజమాని అశోక్ యాదవ్.ఈనెల 4వ తేదీ నుంచి బాత్ రూమ్ బల్బులో సీక్రెట్ గా అమర్చిన సీసీ కెమెరా ద్వారా వీడియోలను ఎలక్ట్రీషియన్ చింటూకు సైతం షేర్ చేసేవాడని సమాచారం. ఇలా గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను ఫోన్ చూస్తూ శునకానందం పొందేవాడు ఇంటి ఓనర్ అశోక్ యాదవ్. బాత్ రూమ్ లో స్నానం చేస్తున్న సమయంలో సీసీ కెమెరా అమర్చిన బల్బు హోల్డర్ నుంచి లైట్ బ్లింక్ అవ్వడం గమనించిన టెనెంట్ ఫ్యామిలీ వెంటనే ఈ విషయాన్ని ఓనర్ కు చెప్పారు. ఇందులో సీసీ కెమెరా పెట్టినట్లు నాకు తెలియదు, ఎలక్ట్రీషియన్ చింటూను అడుగుతానిని చెప్పడంతో, అనుమానం వచ్చిన టెనెంట్ ఫ్యామిలీ షీటీమ్ ను ఆశ్రయించారు. షీటీమ్ రంగంలోకి దిగడంతో బాత్ రూమ్ కెమెరా బాగోతం వెలుగు చూసింది. ఇంటి ఓనర్ అశోక్ ను అదుపులోకి తీసుకున్న షీటీమ్ తమదైన స్టైల్ లో విచారిస్తున్నారు. కేసును మధురానగర్ పిఎస్ కు బదిలీ చేయడంతో ,కేసులో మరో నిందితుడు ఎలక్ట్రీషియన్ చింటూ కోసం ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగి, మొత్తానికి పాత్రదారి చింటూని సైతం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా రికార్డ్ చేసిన వీడియోలను ఏదైనా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేస్తున్నారా, వివాహిత ప్రైవేటు వీడియోలను ఏం చే?సేవారు అనే విషయాలనను రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు మధురానగరక్ పోలీసులు. ఇలా ఇంటి ఓనర్ కదా అని నమ్మి ఇంటి తాళాలు ఇస్తే ,ఏకంగా బాత్ రూమ్ బల్బులో సీసీ కెమెరాలు పెట్టిన తీరు అద్దెకు ఉండే కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోంది.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

కమాన్ పూర్: రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 164 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 69 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 14 మంది ఉద్యోగులు హాజరై, 11 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ ఎస్వోటుజిఎంబి.వి.సత్య నారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి,టి.మల్లిక, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పియం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి మనోజ్ కుమార్, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేం దర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాంస విక్రయాలకు

# కొత్త లైసెన్సింగ్ విధానం



ఏలూరు,: ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. చికెన్ షాపులు, విక్రయాలకు సంబంధించిన అంశంపై ఒక నిర్ణయానికి వచ్చింది. చికెన్ విక్రయాల్లో అక్రమాలను అరికట్టేందుకు కొత్త లైసెన్సింగ్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ చికెన్ వ్యాపారంలో పారదర్శకతను పెంచేందుకు లైసెన్సింగ్ విధానాన్ని ప్రవేశపెడుతోంది. దీని ద్వారా ప్రతి చికెన్ దుకాణానికి లైసెన్స్ తప్పనిసరి. ఈ లైసెన్సు ద్వారా కోళ్ల సప్లై చైన్ ను పూర్తిగా పర్యవేక్షించవచ్చు. పౌల్ట్రీ ఫారాల నుంచి కోళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? షాపుల యజమానులు ఎవరికి అమ్ముతున్నారు? అనే విషయాలను ట్రాక్ చేసేలా పక్కా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ బోర్డు తీర్మానం చేసింది. ఈ సమాచారాన్ని పక్కాగా నమోదు చేస్తారు.ఆహార రంగంలో చికెన్ అమ్మకాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. అయితే చికెన్ విక్రయాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల విజయవాడలో పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో.. సంస్థ చైర్మన్ ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పశుసంవర్ధక శాఖ కీలక అధికారులు సైతం పాల్గొన్నారు. గతంలో జరిగిన మాంసం మాఫియా అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అందులో భాగంగా ప్రతి చికెన్ షాప్ కచ్చితంగా లైసెన్స్ తీసుకోవాల్సిందేనని తీర్మానించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మాంసం దుకాణాల క్రమబద్ధీకరణ పై దృష్టి సారించింది. మున్సిపాలిటీలో మాంసం దుకాణాలపై అకస్మిక దాడులు చేసి అక్రమాలను అరికట్టాలని నిర్ణయించింది. హోటల్సు రెస్టారెంట్ల నిర్వాహకులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన చికెన్ షాపుల నుంచే మాంసం కొనుగోలు చేసేలా ప్రోత్సహించనుంది ఏపీ ప్రభుత్వం.సాధారణంగా పౌల్ట్రీ లో కోళ్లు పెరిగేందుకు స్టెరాయిడ్లు ఎక్కువగా వాడుతారు. అలా వాడితేనే కోళ్ల ఎదుగుదల ఉంటుంది. వ్యాపారం లాభసాటిగా ఉంటుంది. అయితే ఇకనుంచి స్టెరాయిడ్లు వాడకుండా ప్రభుత్వం తనిఖీలు ముమ్మరం చేయనుంది. స్టెరాయిడ్లు వాడిన కోళ్ల మాంసం తింటున్న వారికి అనారోగ్య సమస్యలు కలుగుతున్నాయి. అందుకే వాటిని నియంత్రించాలని నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు చికెన్ షాపుల్లో వ్యర్థాలను చేపలకు ఆహారంగా వాడుతున్న మాఫియాను అరికట్టి.. ప్రజారోగ్యాన్ని ఇబ్బందిగా కలగకుండా వ్యర్థాలను సేకరించి సురక్షితంగా పారవేయాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు మాంస అభివృద్ధి సంస్థ ద్వారా మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఒక్కో మోడల్ దుకాణం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం విశేషం. మొత్తానికైతే చికెన్ దుకాణదారుడు కచ్చితంగా లైసెన్స్ తీసుకునేలా నిర్ణయం తీసుకోవడం మాత్రం ఆహ్వానించదగ్గ పరిణామం

## పెగడపల్లి మండలంలో బీసీ బందు విజయవంతం

### బీసీలపై బిజెపికి చిత్తశుద్ధి లేదు
### బీసీల ద్రోహి బిజెపి పార్టీ
### మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

పెగడపల్లి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును, ఆర్డినెన్స్ ను కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి పార్టీకి ఆమోదం తెలిపే ఆలోచన లేదని, బీసీల ద్రోహి బిజెపి పార్టీ అని పెగడపల్లి ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మం డలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, మండల బీసీ సంఘ నాయ కులతో కలిసి నిర్వహించిన బీసీ బంద్ విజయవంతమైంది. అన్ని రకాల దుకాణ సముదాయాలను మూసివేశారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ ఆలోచన మేరకుబీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశంతో శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టి, తీర్మానం చేసి, ఆర్డినెన్స్ జారీ చేసి, ఆర్డినెన్స్ ఆమోదం పొందడానికి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ కి పంపించారు. బీసీలకు 42% రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఆమోదం తెలుకుండా పెండింగ్లో పెట్టినందున కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలపాలని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక బందుకు పిలుపునిచ్చిన సందర్భంగా బీసీ జాయింట్ యాక్షన్ కమిటీకి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకుపెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ హాజరై బీసీ నాయకులతో కలిసి మండల కేంద్రంలోని స్కూల్లు, వ్యాపార సముదాయాలు రవాణా వాహనాలు నిలిపివేసి,బందును విజయవంతం చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ రాష్ట్రంలో కులగలను చేసి 56% బిసి లు ఉన్నట్టు గుర్తించారు. దానికి అనుగుణంగా రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిసి లకు 42% రిజర్వేషన్ కల్పించడానికి శాసనసభలో తీర్మానం చేసి ఆర్డినెన్స్ జారీ చేయడం జరిగిందన్నారు. ఆర్డినెన్ను రాష్ట్ర గవర్నర్ ఆమోదించి కేంద్రానికి పంపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీల పై బిజెపి పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆర్డినెన్స్ పై సంతకం చేసి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం పెగడపల్లి మండల అధ్యక్షులు రాజ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు కడారి తిరుపతి పూసాల తిరుపతి, చాట్ల విజయ భాస్కర్, తౌటు గంగాధర్, శ్రీరామ్ అంజయ్య,నీరటి రాజేందర్, బత్తిని శేఖర్ గౌడ్, మైపాల్ గౌడ్, దీకొండ మహేందర్, దీకొండ తిరుపతి, లైసెట్టి తిరుపతి, పుల్కం జలపతి, పలువురు బీసీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఇక రాఘవరెడ్డే...

ఒంగోలు,: ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మాగుంట కుటుంబానికి మంచి పట్టుంది. మాగుంట కుటుంబం నుంచి వరసగా పార్లమెంటు సభ్యులుగా ఎన్నికవుతూ వస్తున్నారు. 2019 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయినప్పటికీ 2024 ఎన్నికల్లో తిరిగి పోటీ చేసి గెలుపొందారు. అయితే మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేసిన ప్రకటనతో ఆయన వారసుడిని ఒంగోలు ప్రజలు ఎంతమాత్రం ఆదరిస్తారన్నది ఇప్పుడు ప్రశ్న. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు నియజకవర్గం నుంచి తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. తాను రాజకీయంగా విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నానని, అందుకే రాఘవరెడ్డిని ఎన్నికల బరిలో నిలపాలని నిర్ణయించుకున్నట్లు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం చరిత్ర చూస్తే టీడీపీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. మొత్తం ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గానికి పద్దెనిమిదిసార్లు ఎన్నికలు జరిగితే ఇక్కడ తెలుగుదేశం పార్టీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. 1984లో టీడీపీ పార్టీ స్థాపించిన కొత్తలో బెజవాడ పాపిరెడ్డి ఇక్కడి నుంచి గెలుపొందారు. తర్వాత 1999 ఎన్నికల్లో టీడీపీ నుంచి కరణం బలరాం కృష్ణమూర్తి గెలిచారు. మూడో సారి 2024 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి గెలుపొందారు. అంటే టీడీపీ కంటే ఇక్కడ కాంగ్రెస్, వైసీపీలే ఎక్కువ సార్లు విజయం సాధించాయి. దీనికి కారణం కూడా లేకపోలేదు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉండటంతో టీడీపీకి అవకాశం తక్కువ సార్లు దక్కింది. ..

ఇక మాగుంట సుబ్బరామిరెడ్డి 1991లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆయన హత్య జరిగిన తర్వాత మాగుంట సతీమణి పార్వతమ్మ 1996లో ఎంపీగా ఎన్నికయ్యారు. ఇక 1998, 2004, 2009లో వరసగా మాగుంట శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచారు. 2014లో టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2024 లో టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే వచ్చే ఎన్నికలలో మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించడంతో ఇప్పుడు వైసీపీ నుంచి తిరిగి వైవీ సుబ్బారెడ్డి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి వైవీని తట్టుకుని యువకుడు మాగుంట రాఘవరెడ్డి ఏమాత్రం నెగ్గుకొస్తారన్నది చూడాలి. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి వచ్చే ఎన్నికల నుంచి ఇక తాను పోటీ చేయనని ప్రకటించారు. ఒంగోలులో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో ఆయనీ ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల నుంచి తన కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. ఈ ఎన్నికల్లోనే రాఘవరెడ్డి పోటీ చేయాల్సి ఉన్నా.. చంద్రబాబు ఆదేశాలతో తానే పోటీ చేశానని మాగుంట చెబుతున్నా రు. మాగుంటకు ఇటీవల ఆరోగ్యం సరిగ్గా ఉండటం లేదు.గుండె ఆపరేషన్ కూడా చేయించుకున్నారు.

సోమవారం
జనవరి 19, 2026
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# విన్నంతలో ఎన్ని వింతలో..



సంగీతం కాలక్షేపానికి సాధనం కాదు. శ్రావ్యమైన సంగీతం ఓ థెరపీ. మనసును ప్రశాంతంగా ఉంచే సాధనం ఇది. సంగీతానికి రోగాలను నయం చేసే శక్తి ఉందని పలు పరిశోధనల్లో తేలింది. చక్కటి పాటలు, మ్యూజిక్ వినడం వల్ల రక్త ప్రసరణ సజావుగా సాగుతుందనీ, ఊపిరితిత్తులు లయబద్ధంగా పనిచేస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అమృతగానం వింటూ ఆదమరిస్తే.. మానసిక ఆందోళనలు తోకముడుస్తాయని అంటున్నారు. ఒత్తిడి నుంచి ఉపశమనానికి సంగీతాన్ని మించిన మార్గం లేదు. అయితే, మానసిక ఒత్తిడికిగురైనప్పుడు పాటలు కాకుండా..వాద్య సంగీతం వింటే మరింత మేలు కలుగుతుందట. ఉదయం కోడి కూసే వేళకు తోడిరాగం ఆస్వాదించండి.. తక్షణ ఉపశమనం లభించడం ఖాయం. పాటలు వింటూ వ్యాయామం చేయడం వల్ల ఎక్కువ ఫలితం లభిస్తుంది. బరువు తగ్గాలని భావించేవారు సంగీతం వింటూ వ్యాయామం చేస్తే ఫలితాలు బాగుంటాయట. మనలో మరింత ఉత్సాహం పెరుగుతుంది. మానసికంగా, శారీరకంగా కూడా ఉల్లాసంగా ఉండవచ్చు. ఒళ్లు నొప్పులు తగ్గించడంలోనూ సంగీతం గుణం చూపిస్తుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. అందుకే కొందరికి సర్జరీ సమయంలో, ఆ తర్వాత కూడా మంచి సంగీతం వినమని డాక్టర్లు చెబుతారు. గాయాలపాలైనప్పుడు రోజూ సంగీతం వినడం వల్ల నొప్పి నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. పిల్లల మెదడు ఎదుగుదలకూ సంగీతం తోడ్పడుతుంది. జోల పాటలు, రైమ్స్ వంటివిపిల్లల్లో ఐక్యూ స్థాయిని పెంచుతాయి. పాటలు వింటూ పెరిగేపిల్లలు, మిగతా వారితో పోల్చితే మరిన్ని తెలివితేటలు కలిగి ఉంటారని వైద్యులు చెబుతున్నారు. మహిళలు గర్భంతో ఉన్నప్పుడు మంచి సంగీతం వినడం వల్ల వారి కడుపులోని బిడ్డ కదలికల్లో మార్పు వస్తుందట. నెలలు నిండకుండా పుట్టిన పిల్లల్లోనూ ఆరోగ్యం మెరుగయ్యేందుకు సంగీతం సాయపడుతుంది. ఎన్నో మానసిక వ్యాధులచికిత్సలో సంగీతం ఉపయోగపడుతుంది. అల్జీమర్స్ సమస్య ఉన్న వారు సంగీతం వింటే మతి మరుపును అధిగమించవచ్చు. ఆటిజంతో బాధపడుతున్న వారికి మ్యూజిక్ థెరపీ వల్ల వారి కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి. డిప్రెషన్, ఆత్రుత, కోపం, భయం వంటి వాటిని తగ్గించే శక్తి సంగీతానికి ఉంది.

# కారంగా ఉంటుందని పచ్చిమిర్చిని పక్కన పెట్టేస్తున్నారా..

## ఈ లాభాలు తెలిస్తే ఇకపై అలా చేయరు..!

ఒకప్పుడు మన పూర్వీకులతోపాటు పెద్దలు కూడా పచ్చి మిర్చిని రోజూ తినేవారు. దీన్ని వారు తమ రోజువారి ఆహారంలో భాగం చేసుకునేవారు. చద్దన్నంలో పచ్చి మిర్చిని నంజుకుని తినేవారు. అయితే పచ్చి మిర్చి వల్ల కలిగే లాభాలు తెలిస్తే ఎవరైనా దీన్ని ఇష్టంగా తింటారు. ఒకప్పుడు మన పూర్వీకులు వీటిని రోజూ తినేవారు. అందుకనే వారు ఎంత వయస్సు వచ్చినా ఆరోగ్యంగా ఉండేవారు. ఈ క్రమంలోనే పచ్చి మిర్చిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిర్చి కారంగా ఉంటుందని చాలా మంది తినేందుకు ఆసక్తిని చూపించరు. కూరల్లో వచ్చినా పడేస్తుంటారు. కానీ పచ్చి మిర్చిలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

రోగ నిరోధక శక్తికి..: పచ్చి మిర్చిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండ్లలో కన్నా పచ్చి మిర్చిలోనే అధికంగా విటమిన్ సి ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక పచ్చిమిర్చిని ఆహారంలో భాగం చేసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. పచ్చి మిర్చిలో బీటా కెరోటిన్ అధికంగాఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. దీంతో కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల సమస్యలు తగ్గిపోతాయి. వృద్ధాప్యంలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు.

బరువు తగ్గేందుకు..: పచ్చి మిర్చిలో విటమిన్ బి6, బి9 అధికంగా ఉంటాయి. ఇవి మన శరీర మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. ఈ విటమిన్ల వల్ల నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యం



మెరుగు పడుతుంది. నరాల బలహీన తగ్గుతుంది. మెడ, భుజాల నొప్పుల నుంచి ఉపశ మనం లభిస్తుంది.ఎర్ర రక్త కణాలుఉత్పత్తి అవుతాయి.రక్తం పెరుగు తుంది. రక్తహీనత తగ్గుతుంది. పచ్చిమిర్చిలో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.ఇవి ఆక్సీకరణఒత్తిడిని తగ్గిస్తాయి.దీంతో క్యాన్స ర్, డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. జీర్ణక్రియకు..: పచ్చిమిర్చిలో క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది థర్మోజెనిక్ గుణాలను కలిగి ఉంటుంది. అంటే శరీర ఉష్ణోగ్రతను కాసేపు పెంచుతుందన్నమాట. దీంతో మెటబాలిజం పెరుగుతుంది. ఫలితంగా క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. కాబట్టి పచ్చి మిర్చిని తింటుంటే బరువును తగ్గించుకోవడం తేలికవుతుంది. పచ్చి మిర్చిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. పచ్చి మిర్చిని అధికంగా తింటే కడుపులో మంట వస్తుంది. కానీ మోతాదులో తింటే జీర్ణ క్రియకు సహాయ పడతాయి. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తాయి. ఇలా పచ్చిమిర్చితో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# అశ్వగంధ.. ఓ అద్భుతమైన మూలిక..

## ఇది అందించే ప్రయోజనాలు అమోఘం..

ఆయుర్వేదంలో అనేక రకాల మూలికలు ఉన్నాయి. అవి అనేక ఔషధ విలువలను కలిగి ఉంటాయి. అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. వాటిల్లో అశ్వగంధ కూడా ఒకటి. దీని పేరు మీరు వినే ఉంటారు. అశ్వగంధనే ఇండియన్ జిన్సెంగ్ అని, వింటర్ చెర్రీ అని కూడా పిలుస్తారు. ఇది మనకు మార్కెట్‌లో ఎక్కువగా పొడి రూపంలో లభిస్తుంది. అశ్వగంధకు చెందిన వేర్లను పొడిగా తయారు చేసి మనకు విక్రయిస్తారు. దీన్ని రాత్రి పూట పాలలో కలిపి తాగాల్సి ఉంటుంది. అశ్వగంధ చూర్ణాన్ని రోజూ తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. అనేక వ్యాధులను నయం చేసే శక్తి అశ్వగంధకు ఉందని వారు అంటున్నారు. అశ్వగంధ మనకు అనేక అద్భుతమైన లాభాలను అందిస్తుందని వారు చెబుతున్నారు. అశ్వగంధ ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. నేటి తరుణంలో చాలా మంది నిత్యం ఒత్తిడి, ఆందోళనను ఎదుర్కొంటున్నారు. అలాంటి వారు అశ్వగంధను వాడుతుంటే ప్రయోజనం ఉంటుంది. ఈ పొడిని తీసుకుంటే మైండ్ రిలాక్స్ అయి నిద్ర కూడా చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. అశ్వగంధ పొడిని తీసుకోవడం వల్ల శరీరం ఉత్సాహంగా మారుతుంది. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ముఖ్యంగా రాత్రి పూట దీన్ని తీసుకుంటే మరుసటి రోజు మొత్తం ఉత్సాహంగా ఉంటారు.

పురుషుల శృంగార సామర్థ్యానికి.. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు కండరాల నొప్పుల బారిన పడుతుంటారు. అలాంటి వారు అశ్వగంధ చూర్ణాన్ని పాలతో కలిపి తీసుకుంటే ఆయా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. తిరిగి పనిచేసేందుకు కావల్సిన శక్తి శరీరానికి లభిస్తుంది. కండరాలు నిర్మాణమవుతాయి. దేహం చక్కని ఆకృతిని పొందుతుంది. అశ్వగంధను తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులు



ఆక్సిజన్‌ను మరింత ఎక్కువగా శోషించుకుంటాయి. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం సైతం పెరుగుతుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. అశ్వగంధ పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది వారి జననావయవాలకు రక్త సరఫరా జరిగేలా చూస్తుంది. దీంతో శృంగారంపై ఆసక్తి పెరుగుతుంది. వీర్యం వృద్ధి చెందుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

మెదడు పనితీరుకు..: అశ్వగంధను తీసుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. అశ్వగంధ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఈ పొడిని తీసుకుంటే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారికి కూడా అశ్వగంధ మేలు చేస్తుంది. దీన్ని తీసుకుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి.

.అశ్వగంధ పొడి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీని వల్ల సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇలా మనకు అశ్వగంధ అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అయితే దీన్ని తీసుకునే ముందు డాక్టర్ సలహాను పాటించాలి. కొందరికి ఇది పడకపోవచ్చు. కనుక డాక్టర్ సలహా మేరకు దీన్ని వాడుకుంటే మంచి ఫలితాలను రాబట్టవచ్చు.

# ఆరోగ్యంగా ఉన్నప్పుడే..



మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడు చేసే దాన ధర్మాలే నిజమైనవి. మంచి పనులు చేయాలని భావించి దానికి కట్టుబడి ఉండాలి. తన శక్తి మేరకు దైవ మార్గంలో ధనాన్ని ఖర్చు పెట్టాలి, దానాలు చేయాలి. మంచి పనులు చేస్తూ చనిపోతే తగినంత పుణ్యఫలం వస్తుంది. అయితే జీవితమంతా మంచిపనులు, దానాలు చేయకుండా కేవలం ముసలితనంలో, మరణ దశలో చేయడం సత్ఫలితాలను ఇవ్వవు. అల్లాహ్‌ను విశ్వసించి, ఆయన మార్గంలో పోరాడటం, దానం చేయడం ఉత్తమమైన సత్కార్యం. పని రాని వాళ్లకు పనిచేసి పెట్టడం, పనిచేసే వాళ్లకు సాయపడటం కూడా పుణ్య ఫలితాన్ని కలిగించేవే. ప్రతి తస్బీహ్ పలుకు ఒక సత్కార్యమే. అల్లాహ్‌ను కీర్తించడం, మంచిని ఆదేశించడం కూడా మంచిపనులే. సాటివారిని నవ్వుతూ పలకరించే మంచి నడవడిక కూడా మంచిపనే. ఇతరులను మాటలతో కాని, చేతలతో కాని హింసించకుండా ఉండటం కూడా గొప్పపనే. అందరూ ప్రార్థనలు చేసే మసీదులను శుభ్రం చేయడం దైవానికి ఇష్టమైన మంచిపని. ఇతరుల కోసం, భావితరాల కోసం పండ్ల చెట్లను నాటడం ఎంతో పుణ్యకార్యం. కష్టపడి చేసిన సత్కార్యానికి పుణ్యఫలం ఎక్కువగా ఉంటుంది. మన దగ్గర ఉన్న గుక్కెడు మేకపాలతో ఇతరుల దాహార్తి తీర్చినా పుణ్యప్రదమే. మంచి మనసుతో ఒక్క ఖర్జూరపు ముక్క దానం చేసినా మనం నరకాగ్ని నుంచి తప్పుకోవచ్చు. భూతదయ కలిగి ఉండటం, నలుగురు నడిచే బాటను శుభ్రం చేయడం, ఇతరుల తగాదా పరిష్కరించడమూ మంచిపనుల ఖాతాలోకే వస్తాయి.

## అందానికి సబ్జా సాయం!

సబ్జా గింజలు.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. ముఖ్యంగా, వేసవిలో వేధించే వేడిని తగ్గిస్తాయి. శరీరం నుంచి టాక్సిన్స్‌ను బయటికి పంపడంలోనూ సాయపడుతాయి. అయితే, అందాన్ని కాపాడటంలోనూ సబ్జా గింజలు ముందుంటాయి. చర్మాన్ని లోలోపలి నుంచి శుభ్రం చేయడంలో సబ్జా గింజలు సమర్థంగా పనిచేస్తాయి. వీటిలో సహజంగా ఉండే డీటాక్స్ గుణాలు.. చర్మం లోపలి పొరల్లో చేరిన టాక్సిన్లను బయటికి పంపిస్తాయి. దాంతో చర్మం కాంతిమంతంగా మారుతుంది. మొటిమలూ తగ్గుముఖం పడతాయి. తక్కువ క్యాలరీలు, అధిక ఫైబర్‌తో నిండిన సబ్జా గింజలు.. ఆకలిని నియంత్రిస్తాయి. ఫలితంగా బరువు తగ్గడంలో సాయపడతాయి.సబ్జా గింజల్లో ఉండే యాంటి బయోటిక్, యాంటి ఫంగల్, యాంటి మైక్రోబియల్ లక్షణాలు.. చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఇందుకు కారణమయ్యే బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధించడంలో సహాయ పడతాయి. సబ్జాలో ఉండే చర్మ స్థితిస్థాపక లక్షణాలు.. చర్మం త్వరగా కోలుకోవడానికి తోడ్పడతాయి. చర్మానికే కాదు.. జుట్టుకూ సబ్జా గింజలు మంచి పోషణ అందిస్తాయి. వీటిలో అధికంగా లభించే విటమిన్ కె, బీటా కెరోటిన్, ఇతర ప్రొటీన్లు.. జుట్టు, కుదుళ్లు దృఢంగా ఉండేలా చేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది.



## సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం పొందాలంటే..

# ఈ ఆకుల జ్యూస్‌ను తీసుకోవాల్సిందే..!

ప్రతి ఏడాది లాగా కాకుండా ఈసారి కాస్త ముందుగానే వర్షాకాలం సీజన్ వచ్చింది. ప్రతి ఏడాది జూన్ 3వ వారంలో ఈ సీజన్ మొదలవుతుంది. కానీ మే నెల చివరి వారంలోనే అనూహ్యంగా నైరుతి రుతు పవనాలు ప్రవేశించాయి. దీంతో వాతావరణం చల్లబడింది. వేసవి తాపం నుంచి ఉపశనం లభించింది. అయితే అంతా బాగానే ఉంటుంది కానీ సీజన్ మారినప్పుడు దగ్గు, జలుబు, జ్వరం అందరినీ ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. ఈ సీజన్‌లో దోమలు విజృంభిస్తాయి. దీంతో డెంగీ, మలేరియా వంటి విష జ్వరాలు కూడా ప్రబలుతుంటాయి. అయితే ఈ సీజన్ లో మన ఆరోగ్యం సురక్షితంగా ఉండాలంటే ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుకోవాల్సి ఉంటుంది. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇమ్యూనిటీ పవర్ పెరగాలంటే అందుకు బొప్పాయి ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి.

జీర్ణ సమస్యలకు..: బొప్పాయి ఆకుల పేరు చెప్పగానే అందరికీ డెంగీ జ్వరానికి సంబంధించిన ప్లేట్‌లెట్ల విషయమే గుర్తుకు వస్తుంది. డెంగీ వచ్చిన వారిలో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గుతుంది. దీంతో బొప్పాయి ఆకుల రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. దీంతో ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగి త్వరగా జ్వరం నుంచి కోలుకుంటారు. అయితే బొప్పాయి ఆకులు కేవలం ఇందుకే కాదు, ఇంకా అనేక రకాల అనారోగ్య సమస్యలకు ఔషధంగా పనిచేస్తాయి. బొప్పాయి ఆకుల జ్యూస్‌ను సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ఆకుల జ్యూస్‌లో పపైన్, కైమోపపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. కనుక అజీర్తి ఉన్నవారు ఈ ఆకుల రసాన్ని తాగుతుంటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. తిన్న ఆహారం జీర్ణమై అజీర్తి తగ్గుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

షుగర్ తగ్గేందుకు..: జీర్ణాశయంలో అల్సర్లు ఉన్నవారు బొప్పాయి ఆకుల రసాన్ని తాగుతుంటే ఫలితం ఉంటుంది. మలబద్ధకం ఉన్నవారికి కూడా ఈ ఆకులు ఔషధంగా పనిచేస్తాయి. బొప్పాయి ఆకుల్లో పపైన్‌తోపాటు ఫ్లేవనాయిడ్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. అందువల్ల బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, చర్మంపై దద్దుర్లు ఉన్నవారికి ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఆయా సమస్యలను వెంటనే తగ్గించుకోవచ్చు. ఈ ఆకుల రసాన్ని సేవిస్తుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని పలువురు సైంటిస్టులు జంతువులపై చేసిన అధ్యయనాల్లో వెల్లడైంది. బొప్పాయి ఆకుల రసాన్ని సేవిస్తుంటే ఇన్సులిన్ సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. దీన్ని శరీరం సక్రమంగా వినియోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

రోగ నిరోధక శక్తికి..: బొప్పాయి ఆకుల్లో విటమిన్లు ఎ, సి, ఇలతోపాటు అనేక యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి.

# మేనికి.. పసుపు నూనె



ఆరోగ్యంతోపాటు అందాన్ని కాపాడటంలో 'పసుపు' ముందుంటుంది. అయితే, పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన నూనె కూడా అందాన్ని అందలం ఎక్కిస్తుందని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. ముఖంపై మొటిమలు, మచ్చలకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తిని క్రమబద్ధం చేయడంలో పసుపు నూనె సమర్థంగా పనిచేస్తుంది. ఫలితంగా మొటిమల బెడద తగ్గుతుంది. పసుపు నూనెలో ఉండే యాంటి ఆక్సిడెంట్లు, యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. చర్మానికి కావాల్సిన తేమను అందించి, పొడి చర్మం సమస్యను దూరం చేస్తాయి. ఇక ముఖంపై ముడతలు, గీతలను నివారించడం వల్ల మేనిఛాయ మరింత మెరుగవుతుంది. పసుపు నూనెలో యాంటి మైక్రోబియల్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, Printed at MEDCHAL MALKAJGIRI and Published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur, Editor : KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, Chief Editor : Mare Chinna Babu CONTACT : 9490617567, 94906 17666